ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 11, మే 2026 16 పేజీలు

అశ్వారావుపేట ప్రభాతవార్త : అడుగడుగునా విచ్చలవిడిగా పేట్రేగిపోతున్న "బెల్ట్ షాపుల్లో" పెద్దఎత్తున మద్యం నిల్వలు కనిపిస్తున్నాయి. ఈ మాట చెప్పడానికి ఏమాత్రం సంకోచించక్కర్లేదు. ఆధారాలు చూపించేందుకేదో అధ్యయనాల ఆవశ్యకత కనిపించదు. ప్రభుత్వాల ప్రత్యేక "సిట్" ల అవసరం అంతకన్నా లేదు. పట్టణాలు.. గ్రామాలూ మొత్తం ఈ దుకాణాలతో కమ్ముకుని ఉన్నాయి. కాబట్టి లైసెన్స్ వైన్‌షాపుల ప్రాంగణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ దాటకూడని..ఇంత పెద్దమొత్తపు మద్యం ఎక్కడపడితే అక్కడికి ఎక్కడినుంచి తరలి వస్తున్నదనేది ఇప్పుడు అందరి మెదళ్ళనూ తొలిచి వేస్తున్న మిలియన్‌డాలర్ల సంశయం. రూ.కోట్ల పెట్టుబడితో అధికారికంగా వ్యాపారాలు చేసే "లైసెన్స్‌హోల్డర్లు" ఎట్టి పరిస్థితుల్లోనూ నియమాలు ఉల్లంఘించరు. ఎందుకంటే వారి రంగంలో అపార అనుభవం గడించిన వారు.

- ఎన్‌డిపి కి అవకాశం లేకపోవచ్చు
- మరి అన్ని వేల లీటర్ల మందు ఎలా వస్తున్నది
- ఆబ్కారీ అడ్రసెక్కడ
- యంత్రాంగం ఉన్నట్టా లేనట్టా
- ఎక్సయిజ్ వ్యవస్థ చిన్నాభిన్నం
- పత్రికలవారి ఫోన్లకు వారెవరూ స్పందించడం లేదు

2లో





హైకోర్టుని ఆశ్రయిం చేందుకు అంతా సిద్ధం

# ఈ లిక్కరంతా ఎక్కడిది !?

మాది కాదంటున్న లైసెన్స్‌హోల్డరు.. అక్రమ తయారీ ఏదైనా ఉన్నదా



2లో

## రామయ్య చెంతకు అంజన్న మాలధారణ భక్తులు

- రేపు రామాలయంలో మాల విరమణకు దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
- కొండగట్టు అంజన్నకు భద్రాద్రి రామయ్య పట్టు వస్త్రాలు అందజేసిన దేవస్థానం ఈవో

భద్రాచలం,ప్రభాతవార్త: భద్రాచలంలో మంగళ వారం జరిగే హనుమాన్ జయంతి వేడుకలకు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, నల్గొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అంజన్న దీక్షితులు భద్రాచలం చేరుకొని రామయ్య దర్శనం చేసుకుంటున్నారు. గత మూడు రోజులుగా హనుమాన్ భక్తుల రద్దీ పెరిగింది.

సత్తుపల్లి, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా కార్మిక రంగంలో పెద్ద మార్పులకు దారితీసే నాలుగు కొత్త లేబర్ కోడ్స్ అమలుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్య కోడ్‌ల రూపంలో రూపొం దించిన ఈ కొత్త చట్టాలు అమలులోకి వస్తే, సింగరేణి వంటి భారీ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. ముఖ్యంగా కార్మిక సంఘాల పాత్ర, సమ్మెల హక్కు, పని గంటలు, వేతన నిర్మాణం వంటి అంశాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో ఇప్పటికే కార్మిక వర్గాల్లో చర్చ మొదలైంది.

- కార్మిక హక్కులపై కేంద్రం కొత్త చట్టాలు
- యూనియన్ల భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళనలు

2లో

## కొత్త లేబర్ కోడ్స్‌తో సింగరేణిలో కలకలం



## గాలివాన బీభత్సం.. నేలకొరిగిన 62 ఏళ్ల భారీ వృక్షం

2లో



# ఈ లిక్కరంతా ఎక్కడిది !?

**మాది కాదంటున్న లైసెన్స్ హోల్డర్లు**

**అక్రమ తయారీ ఏదైనా ఉన్నదా**

**ఎన్‌డిపి కి అవకాశం లేకపోవచ్చు**

**మరి అన్ని వేల లీటర్ల మందు ఎలా వస్తున్నది**

**ఆబ్కారీ అడ్రస్సెక్కడ**

**పత్రికలవారి ఫోన్లకు వారెవరూ స్పందించడంలేదు**

**యంత్రాంగం ఉన్నట్టా లేనట్టా**

**ఎక్సయిజ్ వ్యవస్థ చిన్నాభిన్నం**

**హైకోర్టుని ఆశ్రయించేందుకు అంతా సిద్ధం**

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** అడుగడుగునా విచ్చలవిడిగా పేట్రేగిపోతున్న "బెల్ట్‌షాపుల్లో" పెద్దఎత్తున మద్యం నిల్వలు కనిపిస్తున్నాయి. ఈ మాట చెప్పడానికి ఏమాత్రం సంకోచించక్కర్లేదు. ఆధారాలు చూపించేందుకేదో అధ్యయనాల ఆవశ్యకత కనిపించదు. ప్రభుత్వాల ప్రత్యేక "సిట్" ల అవసరం అంతకన్నా లేదు. పట్టణాలు..గ్రామాలూ మొత్తం ఈ దుకాణాలతో కమ్ముకుని ఉన్నాయి. కాబట్టి లైసెన్స్ వైన్‌షాపుల ప్రాంగణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ దాటకూడని..ఇంత పెద్దమొత్తపు మద్యం ఎక్కడపడితే అక్కడికి ఎక్కడినుంచి తరలి వస్తున్నదనేది ఇప్పుడు అందరి మెదళ్ళనూ తొలిచి వేస్తున్న మిలియన్‌డాలర్ల సంశయం. రూ.కోట్ల పెట్టుబడితో అధికారికంగా వ్యాపారాలు చేసే "లైసెన్స్‌హోల్డర్లు" ఎట్టి పరిస్థితుల్లోనూ నియమాలు ఉల్లంఘించరు. ఎందుకంటే వారి రంగంలో అపార అనుభవం గడించిన వారు. ఈ విధంగా తాము తమ లైసెన్స్ మీద "అధికారిక లిక్కర్ స్టాక్ పాయింట్‌నుంచి" బ్యాచ్ నెంబర్లతో సహా డబ్బుకట్టి తెచ్చుకున్న బ్రాండ్..విస్కీ..బీరు బాటిళ్ళను కేవలం వారికి కేటాయించబడిన చోటే విక్రయించాలని, ఇందుకు విరుద్ధంగా అనుమతి పొందని ప్రదేశాలకు తరలించి అత్యధిక ధరలకు అమ్మితే లైసెన్సే రద్దయిపోతుందనే ప్రమాదాన్ని గ్రహించలేని అమాయకులు కాదుకదా. అందువల్ల ఆయా అధికారిక దుకాణాల వారు ఈపని చేయరు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. మరోపక్కనేమో ఈ సందిగ్ధాన్ని నివృత్తి చేసుకునేందుకు సంబంధిత ఆబ్కారీవారికి ఆదివారం నాడు కొందరు విలేకర్లు ఫోన్ చేస్తే వారెవరూ ఫోన్‌లిఫ్ట్ చేయలేదు. ఇలాటి పరిస్థితుల్లో సందేహాలు మరిన్ని పేరుకుపోతున్నాయి. అసలు తెలంగాణా ఆబ్కారీ చట్టం ఏం చెబుతున్నదో చూద్దాం.

### లిక్కర్ అక్రమ రవాణా నిషేధం

ఆబ్కారీ ఏక్ట్ 17 ఆఫ్ 1968 మూడవ ఛాప్టర్‌లో లిక్కర్ అక్రమ రవాణా ఏవిధంగా నేరమో చెప్పబడింది. ఇందులోని 9 వ పారాని చదివితే మొత్తం అర్థమవుతుంది. చట్టం ఇక్కడ ఏమన్నదంటే..,పర్మిట్ లేకుండా ఏ వ్యక్తి లేదా వ్యవస్థ, లిక్కర్ ఎగుమతి దిగుమతులు, రవాణా చేయడం నిషేధమన్నది. అంటే కేవలం మద్యం అనేది లైసెన్స్ షాపుల్లో మాత్రమే ఉంచి విక్రయించాలన్నమాట. ఒకవేళ ఏదేని ప్రత్యేక పరిస్థితుల్లో అంతర్రాష్ట్ర రవాణా..అంటే ఒకచోటునుంచి మరోచోటుకి తరలించాల్సి వస్తేకనుక..జిల్లా ఆబ్కారీ సూపరింటెండెంట్ స్థాయికి తగ్గని అధికారి ప్రత్యేక పర్మిట్ జారీ




చేస్తారని ఇందులోని 11 వ ఛాప్టర్ చెప్పింది. 12 వ పారాలో దీనికి అనేక షరతులు సూచించబడ్డాయి. సబ్‌సెక్షన్ (1) ప్రకారం ఏదేని ఓ ప్రత్యేక కన్‌సైన్‌మెంట్‌ని ట్రాన్స్‌పోర్ట్ చేయాల్సివస్తే జారీచేయబడే ఆ తాత్కాలిక పర్మిట్ కి పరిమితులున్నాయి. ఎవరైతే రవాణాలో పాల్గొంటున్నారో వారి పేర్లు పొందుపరచాలి. ఎంత సరుకుని (క్వాంటిటీ) రవాణా చేస్తున్నారో స్పష్టంగా పర్మిట్లో చెప్పాలి. ఆ లిక్కర్ యొక్క నాణ్యత లేదా దాని భౌతిక వివరాలుంచాలి. ఆ దారిలో ఈ పర్మిట్ ఎంతకాలం బతికి ఉంటుందో సూచించి.,గడువు తీరిపోతే మాత్రం దానికి కాలదోషం పడుతుంది. ఇలా ఒకటి కాదు అక్రమ రవాణా గురించి చాలా నియమనిబంధనలు ఈ చట్టంలో చెప్పబడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాలు పట్టణాల్లో విచ్చలవిడిగా అమ్ముడుపోతున్న ఈ లిక్కర్ ఎక్కడిదో ఆబ్కారీ వారు సమాధానం చెప్పితీరాలి. ఇలాటి దొంగ వ్యాపారానికి సూపరింటెండెంట్ స్థాయి అధికారి ప్రత్యేక పర్మిట్లు జారీ చేయరుకదా.

### తయారీ సెంటర్లకు అవకాశం లేదుకదా

లైసెన్స్ దుకాణాల నుంచి వారి అధికారిక సరుకు బెల్ట్‌షాపులకు వెళ్లడంలేదని అదే అధికారిక యజమానులు నెత్తీనోరూ బాదుకుంటున్నారు. పైగా పైన చెప్పినట్లు ఆబ్కారీ సూపరింటెండెంట్ స్థాయి అధికారి ఏమీ ఈ చీకటి వ్యాపారానికి ప్రత్యేక పర్మిట్లు జారీచేసే ఛాన్స్ అంతకన్నా లేదు. మరి ఇంత పెద్దమొత్తంలోని లిక్కర్ ఎక్కడినుంచి వస్తున్నది. రెండో ఆప్షన్ ఎక్కడైనా తయారీ కేంద్రాలేమైనా ఉంటాయా. అసలు ఇలాటిదానికి స్కోప్ ఉన్నదా. ఖచ్చితంగా ఉండదు. అది చాలా పెద్ద వ్యవహారం. అంతే కాదు ఈ ఆబ్కారీ చట్టంలో ఛాప్టర్ 4 లో దీనిగురించిన ప్రస్తావన ఉన్నది. ఏ వ్యక్తీ ఒక్క బాటిల్ లిక్కర్ కూడా విక్రయించడానికి వీల్లేదు. ప్రభుత్వ అనుమతి లేకుండా తయారీ కేంద్రాలను(డిస్టిలరీస్ లేదా బ్రేవరేజెస్) స్థాపించే సాహసం చేయకూడదు. అందుకు సహకరించే ఉపకరణాలను కలిగి ఉండరాదు. ఎవరైనా ఈవిధమైన నేరాలకు పాల్పడితే అందుకు నిర్దేశించిన శిక్షలుంటాయి. కాబట్టి తయారీకి వీలులేదు.

### ఎన్‌డిపికి ఛాన్స్ ఉండకపోవచ్చు

ఇక మూడవ ఆప్షన్ ఎన్‌డిపి మద్యం. ఏదేని ఇతర రాష్ట్రాల నుంచి దొంగచాటుగా తెబడినటువంటిదన్నమాట. ఇది కూడా చట్టవిరుద్ధం. ఎవరైనా వ్యక్తులు బయటి రాష్ట్రాలనుంచి తెచ్చుకోవాలంటే స్వల్ప పరిమితుల్లో అనుమతిస్తారు. అంటే కేవలం వ్యక్తిగత వినియోగానికి ఒకరికి 4.5 లీటర్ల ఇండియన్‌మేడ్ ఫారిన్ లిక్కర్, 7.5 లీటర్ల బీర్ అనుమతింపబడుతుంది. అంతకు మించి అవకాశం లేనప్పుడు ఇన్నివేల లీటర్ల లిక్కర్ అశ్వారావుపేట దమ్మపేట మండలాల బెల్ట్‌షాపుల్లో ఏవిధంగా అమ్ముడవుతున్నదో అంతా అయోమయం. లైసెన్స్ హోల్డర్ తరలించడంలేదు, తయారీ కేంద్రాలు లేవు, ఎన్‌డిపి కి అవకాశం లేదు. అయినా బెల్ట్‌షాపులకు సరుకు ఏ ఇరుకు సందుల్లోంచి వస్తున్నదో తెలుసుకోడానికి కొందరు హైకోర్టుని ఆశ్రయించే పనిలో ఉన్నారు. పత్రికలవారికి ఆబ్కారీ సమాధానం చెప్పకుండా ఫోన్లు అటెండ్ కాకపోవచ్చు గాక..రేపు న్యాయస్థానంముందైనా నోరు విప్పాలి కదా.

# గాలివాన బీభత్సం... నేలకొరిగిన 62 ఏళ్ల భారీ వృక్షం

**పాల్వంచ టౌన్, మే 10 ప్రభాతవార్త:** శనివారం రాత్రి పాల్వంచ పట్టణం, మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. భారీగా ఈదురుగాలి రావడంతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మండలంలోని జగన్నాథపురం కేశవాపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మ తల్లి ఆలయంలో 62 ఏళ్లగా పూజలు అందుకుంటున్న రావి వేప చెట్టు కలిసిన భారీ వృక్షం నేలకొరిగింది. రాత్రి సమయంలో ఈ ఘటన జరగడంతో ఎవరికి ఏ ప్రమాదం జరగలేదు. ప్రతి ఏడాది దసరా ఉత్సవాల్లో భాగంగా విష్ణుమూర్తికి, లక్ష్మీదేవికి ఈ చెట్టు కిందనే శాంతి కళ్యాణం జరిపించడం ఆనవాయితీ భక్తులు కూడా సంతానం లేని వారు అమ్మవారి పాదాల వద్ద ఉయ్యాల వచ్చి పూజలు చేసిన తర్వాత ఈ రావిచెట్టుకు చుట్టూ ప్రదక్షిణలు చేసి ఉయ్యాల కడితే సంతాన భాగ్యం కలుగుతుందని నమ్మకం. ఎన్నో ఏళ్లగా పూజలు అందుకుంటున్న భారీ వృక్షం నేలకొరకడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రామయ్య చెంతకు అంజన్న మాలధారణ భక్తులు

**– రేపు రామాలయంలో మాల విరమణకు దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**

**– కొండగట్టు అంజన్నకు భద్రాద్రి రామయ్య పట్టు వస్త్రాలు అందజేసిన దేవస్థానం ఈవో**

**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచలంలో మంగళవారం జరిగే హనుమాన్ జయంతి వేడుకలకు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, నల్గొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అంజన్న దీక్షితులు భద్రాచలం చేరుకొని రామయ్య దర్శనం చేసుకుంటున్నారు. గత మూడు రోజులుగా హనుమాన్ భక్తుల రద్దీ పెరిగింది. అలాగే రామాలయంలో సైతం మంగళవారం జరిగే హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా దేవస్థానం తరపున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రామాలసమయాల్లో మార్పుతో పాటు అంజన్న ఆలయం వద్ద భక్తులకు త్వరితగతిన దర్శనం, మాల విరమణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రముఖ అంజన్న క్షేత్రమైన కొండగట్టులో ఆదివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం తరపున హనుమజ్జంతి సందర్భంగా పట్టువస్త్రాలు దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు ఆధ్వర్యంలో బృందం సమర్పించారు. ఈ సందర్భంగా కొండగట్టు దేవస్థానం తరపున ఆలయ అధికారులు స్వాగతం పలుకగా ఒగ్గు డోలు నృత్యాలు, కోలాటాలతో కళాకారుల విన్యాసాలు చేస్తుండగా హనుమాన్ భక్తుల సమక్షంలో భద్రాద్రి రామయ్య కానుకగా పట్టువస్త్రాలను కొండగట్టు వైదిక బృందంకు అందజేశారు. ప్రతి ఏటా ఇదే విధంగా పెద్ద జయంతి ఉత్సవాల సమయంలో భద్రాద్రి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తుంటారు.భద్రాచలంలో శ్రీరామనవమి, ముక్కోటి ఉత్సవాలతో పాటు హనుమాన్ జయంతికే అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. రామయ్య స్వామికి హనుమాన్ వీర భక్తుడు కావ డంతో ఇటీవల కాలంలో ఆంజనేయ మాలధారు లు అధిక సంఖ్యలో భద్రగిరి వస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు భద్రాద్రి రామయ్య చెం తన ఇరుముడి విరమిస్తున్నారు. సుమారు వారం రోజులపాటు 50 వేల మందికి పైగానే స్వామివారిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో గత ఐదేళ్ల నుంచి హనుమాన్ జయంతి క్రమంగా ఉత్సవంగా మారు తోంది. మంగళవారం హనుమాన్ జయంతి నిరహించనుండటంతో భక్తులకు దేవస్థానంలోని ఆంజనేయస్వామి ఉపాలయంలో మాలవిరమణ చేస్తారు.

# కొత్త లేబర్ కోడ్స్‌తో సింగరేణిలో కలకలం

**కార్మిక హక్కులపై కేంద్రం కొత్త చట్టాలు**

**యూనియన్ల భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళనలు**

**సత్తుపల్లి,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కార్మిక రంగంలో పెద్ద మార్పులకు దారితీసే నాలుగు కొత్త లేబర్ కోడ్స్ అమలుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత మరియు ఆరోగ్య కోడ్‌ల రూపంలో రూపొందించిన ఈ కొత్త చట్టాలు అమలులోకి వస్తే, సింగరేణి వంటి భారీ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. ముఖ్యంగా కార్మిక సంఘాల పాత్ర, సమ్మెల హక్కు, పని గంటలు, వేతన నిర్మాణం వంటి అంశాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో ఇప్పటికే కార్మిక వర్గాల్లో చర్చ మొదలైంది.సింగరేణి సంస్థలో ప్రస్తుతం వేలాది మంది శాశ్వత, కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. బొగ్గు గనుల్లో కష్టతర పరిస్థితుల్లో పని చేసే కార్మికులకు ఇప్పటివరకు అమలులో ఉన్న నిబంధనలకంటే కొత్త లేబర్ కోడ్స్ భిన్నమైన విధానాన్ని తీసుకురానున్నాయి. ముఖ్యంగా"ఒకే రకమైన వేతన నిర్వచనం" అనే అంశం ఉద్యోగుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. కొత్త కోడ్ ప్రకారం ప్రాథమిక వేతనం మొత్తం జీతంలో కనీసం యాభై శాతం ఉండాల్సి ఉంటుంది. దీంతో ఉద్యోగుల పీఎఫ్, గ్రాట్యుటీ మొత్తాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దీర్ఘకాలికంగా ఇది ఉద్యోగుల భవిష్యత్తుకు ప్రయోజనకరంగా మారుతుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. అయితే ఇదే అంశం మరోవైపు ఉద్యోగుల నెలవారీ చేతికి వచ్చే జీతంపై ప్రభావం చూపే అవకాశముంది. ప్రాథమిక వేతనం పెరగడం వల్ల పీఎఫ్ కట్టుబాట్లు కూడా పెరుగుతాయి. ఫలితంగా ప్రతి నెలా చేతికి వచ్చే నగదు తగ్గే పరిస్థితి ఏర్పడవచ్చని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి ఉద్యోగులు ఈ మార్పును భారంగా భావించే అవకాశం ఉందని కార్మిక సంఘాల నాయకులు చెబుతున్నారు.సామాజిక భద్రత కోడ్ ద్వారా కాంట్రాక్టు కార్మికులకు కూడా బీమా, పింఛన్, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించే మార్గం సుగమం కానుంది. ఇప్పటివరకు అనేక రంగాల్లో కాంట్రాక్టు కార్మికులు ప్రాథమిక భద్రత లేకుండా పనిచేస్తుండగా, కొత్త చట్టాలతో వారికి కొంత రక్షణ లభిస్తుందని భావిస్తున్నారు. సింగరేణిలో భారీ సంఖ్యలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇది కొంత ఊరటనిచ్చే అంశంగా మారింది.ఇక సెలవుల విషయంలో కూడా మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటివరకు సంవత్సరానికి 240 రోజులు పని చేసిన వారికి మాత్రమే వార్షిక సెలవుల అర్హత ఉండేది. కొత్త నిబంధనల ప్రకారం ఆ పరిమితిని 180 రోజులకు తగ్గించారు. దీనివల్ల ఎక్కువ మంది కార్మికులు సెలవుల ప్రయోజనం పొందే అవకాశం ఉంది.అయితే పని గంటల అంశం మాత్రం తీవ్ర చర్చకు దారితీస్తోంది. కొత్త కోడ్స్ ప్రకారం రోజువారీ పని గంటలను 12 గంటల వరకు పెంచే అవకాశం ఉండటం గనికార్మికులను కలవరపెడుతోంది. వారానికి మొత్తం 48 గంటల పరిమితి కొనసాగినా, రోజుకు ఎక్కువసేపు పని చేయాల్సి రావడం వల్ల శారీరక, మానసిక ఒత్తిడి పెరుగుతుందని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. ముఖ్యంగా భూగర్భ గనుల్లో పనిచేసే కార్మికులకు ఇది ప్రమాదకర పరిస్థితులకు దారితీసే అవకాశముందని అంటున్నారు.పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా యాజమాన్యాలకు మరింత అధికారం లభిస్తుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. 300 మందికి లోపు కార్మికులు పనిచేసే యూనిట్లలో ప్రభుత్వ అనుమతి లేకుండానే లేఆఫ్‌లు, తొలగింపులు చేపట్టే అవకాశం ఉండటంతో ఉద్యోగ భద్రతపై అనిశ్చితి నెలకొంది. సింగరేణి వంటి పెద్ద సంస్థల్లో ప్రత్యక్ష ప్రభావం తక్కువగా ఉన్నా, అనుబంధ విభాగాలు మరియు కాంట్రాక్టు రంగంపై దీని ప్రభావం ఉండొచ్చని కార్మిక నిపుణులు చెబుతున్నారు. కార్మిక సంఘాల విషయానికి వస్తే, కొత్త కోడ్స్ యూనియన్ల వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకురానున్నాయి. 51 శాతం కంటే ఎక్కువ సభ్యత్వం ఉన్న యూనియన్‌కే అధికారిక గుర్తింపు ఇవ్వాలనే ప్రతిపాదనతో పెద్ద యూనియన్లకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. దీంతో చర్చలలో స్పష్టత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, చిన్న యూనియన్లు మాత్రం తమ ఉనికిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.సమ్మెల హక్కుపై విధించిన కొత్త నిబంధనలు కార్మిక సంఘాలను తీవ్రంగా కలవరపెడుతున్నాయి. సమ్మెకు వెళ్లాలంటే కనీసం 60 రోజుల ముందే నోటీసు ఇవ్వాల్సి ఉండటం, వివాద ట్రిబ్యునల్‌లో ఉన్న సమయంలో సమ్మె నిషేధం ఉండటం వంటి అంశాలు యూనియన్ల ఉద్యమ శక్తిని తగ్గిస్తాయని నాయకులు ఆరోపిస్తున్నారు. సింగరేణిలో తరచూ జరిగే తక్షణ నిరసనలు, ఆకస్మిక ఆందోళనలు ఇకపై కష్టతరమయ్యే అవకాశం కనిపిస్తోంది.ఇంకా యూనియన్లలో బయటి వ్యక్తుల పాత్రపై ఆంక్షలు పెరగడం కూడా రాజకీయ ప్రభావాన్ని తగ్గించే అంశంగా మారనుంది. ఇప్పటివరకు రాజకీయ పార్టీల అనుబంధ యూనియన్లు కీలక పాత్ర పోషించగా, కొత్త నిబంధనలతో ఆ పరిస్థితిలో మార్పులు రావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.మరో కీలక అంశం సింగరేణిలో అమలులో ఉన్న జాతీయ బొగ్గు వేతన ఒప్పందం (ఎన్సీడబ్ల్యూఏ). ఈ ఒప్పందంలోని నిబంధనలు, కొత్త లేబర్ కోడ్స్ మధ్య భేదాలు తలెత్తే అవకాశం ఉందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పని గంటలు, భద్రతా ప్రమాణాలు, వేతన నిర్మాణం వంటి అంశాల్లో ఘర్షణలు తలెత్తవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మొత్తంగా చూస్తే, కొత్త లేబర్ కోడ్స్ కార్మికులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే అవకాశమున్నా, తక్షణ ప్రయోజనాలు, ఉద్యోగ భద్రత, సమ్మెల హక్కుల విషయంలో మాత్రం కొత్త సవాళ్లను తీసుకురానున్నాయని స్పష్టమవుతోంది.

# రెండు మండలాల స్థాయి

## విజేత కారేపల్లి బీసీ కాలనీ

### రన్నర్ ఆఫ్ గా నిలిచిన గేట్ కారేపల్లి

### క్రీడాకారులను అభినందించిన గుడిపూడి

*కారేపల్లి మే 10 ప్రభాతవార్త*

రెండు మండలాల స్థాయి క్రికెట్ పోటీల్లో యువకులు క్రీడా స్ఫూర్తితో ఆడి అందరి మనసులు గెలిచారని ఈ టోర్నీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిభ కనపరిచారని టోర్నీ నిర్వాహకులు ఎన్నారై గుడిపూడి తిరుమలరావు అన్నారు.గత రెండు వారాల నుండి గేట్ కారేపల్లి పెద్ద చెరువు సమీపంలో నిర్వహించిన రెండు మండల స్థాయి (సింగరేణి కామేపల్లి) క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిసాయి.ఫైనల్ మ్యాచ్ లో కారేపల్లి బీసీ కాలనీ, గేట్ కారేపల్లి తలపడగా!బీసీ కాలనీ మొదటి బహుమతితో విన్నర్గా,గేట్ కారేపల్లి రన్నర్ గా నిలిచాయి.మొదటి బహుమతిగా రూ.25 వేలు, ట్రోఫీ,ద్వితీయ బహుమతి రూ.15 వేలను సీనియర్ పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు.ఫైనల్ మ్యాచ్ కారేపల్లి బీసీ కాలనీ గేటు కారేపల్లి జట్ల మధ్య హోరా వూరిగా కొనసాగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కారేపల్లి బీసీ కాలనీ జట్టు 10 ఓవర్లలో92 పరుగులు సాధించారు. ఈ టీంలో వెంకటేష్ 60 పరుగులు సాధించడం విశేషం. గేట్ కారేపల్లి జట్టు 10 ఓవర్లలో 60 పరుగులు మాత్రమే చేయగలిగారు.32 పరుగుల తేడాతో బీసీ కాలనీ జట్టు గెలిచి విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా టోనీ నిర్వాహకులు గుడిపూడి తిరుమలరావు మాట్లాడుతూ.. తన తల్లి గుడిపూడి వెంకటరావమ్మ జ్ఞాపకార్థం ఈ క్రీడా పోటీలను నిర్వహించామని,ప్రతి సంవత్సరం ఇదే విధంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని అన్నారు.టోర్నీలో పాల్గొన్న ప్రతి జట్టు క్రీడా స్ఫూర్తితో ఆడారని,యువత అధిక సంఖ్యలో క్రీడల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు.రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వస్తామని తిరుమలరావు తెలిపారు.ఆటల్లో గెలుపు ఓటములు సహజమని నిబంధనల కనుగుణంగా ప్రతి ఆటగాడు నడుచుకోవాలని సూచించారు.పోటీల్లో గెలుపు కంటే క్రీడాస్ఫూర్తితో ఆడటం ముఖ్యమని ఓటమి గెలుపుకు నాంది కావాలన్నారు.చదువుతో పాటు ఆటల్లోనూ రాణించడం ద్వారా క్రమశిక్షణ, నైపుణ్యం పెంపొందుతాయి. అన్నారు.ఆట నియమాలను పాటిస్తూ, ప్రత్యర్థుల పట్ల గౌరవంతో వ్యవహరించడం ఉత్తమ క్రీడాకారుడి లక్షణం. అని పేర్కొన్నారు ఆటలు జీవితంలో ఉత్తేజాన్ని, చైతన్యాన్ని కలిగిస్తాయి .క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అందరి మనసులు గెలవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి స్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూక్యిట్టిబాబు,గుడిపూడి నరసయ్య దుగ్గినేని సత్యనారాయణ,జక్కుల కుమార్,కుసుమ, నాగరాజు,చెరుకూరి రామారావు,కంటగాని కమలాకర్, కంటగాని కిషోర్,భూక్యా విజయ్,సాయి,లాయర్ నరసింహ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మండుటెండకు ఉపాధి కూలీ ప్రాణం బలి

### రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబానికి దిక్కెవరు...?

### ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించా.. ఎంపిడిఓ

### బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తా.. సర్పంచ్

*తల్లాడ, మే 10, ప్రభాతవార్త*

మండుటెండ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. పనికెళితేనే ఆ కుటుంబానికి పొట్ట నిండుతుంది. పని కోసం హాజరు కూడా వేయించుకుంది. పని ముగించక ముందే మాయదారి ఎండకు ప్రాణం గాలిలో కలిసిపోవడంతో తల్లాడ దళిత వాడకు చెందిన కూడా తడికమళ్ళ తిరుపతమ్మ మరణంతో తల్లాడలో విషాదం నెలకొంది. అప్పటి వరకు కూలీలతో కలిసి ఇంటినుండి పని ప్రదేశానికి తోటి కూలీలతో వెళ్ళిన తిరుపతమ్మ విగతజీవిగా మారడంతో కూలీలు రోధిస్తున్న తీరు పలువురిని కలచివేసింది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంతో పని ప్రారంభించక ముందు ఫొటో, పని ముగిశాక ఫొటో తీస్తేనే చేసిన శ్రమకు ఫలితం ఇస్తామని ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తిరుపతమ్మ తోటి కూలీలతో కలిసి హుషారుగా ఫొటో దిగడమే గాక పనిలో కూడా నిమఘ్నమైంది. ఒక్కసారే కళ్ళు తిరగడం, వాంతు కావడం ప్రాణాలు కలిసిపోవడం కూడా చకచకా జరిగిపోవడంతో ఆ కుటుంబానికి దిక్కేవరనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ మేరకు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, శవ పరీక్ష అనంతరం దహన సంస్కారాలు చేయగా పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించా.. ఎంపిడిఓ**

ఉపాధి పనికి వెళ్ళిన తడికమళ్ళ తిరుపతమ్మ మృతిచెందిన సంఘటనపై జిల్లా అధికారులకు నివేదిక సమర్పించానని ఎంపిడిఓ అంబటి శ్రీధర్‌రాజు తెలిపారు. ఆమె హాజరు వేయించుకున్న విషయం, కుటుంబ స్థితిగతులు, కుటుంబ సభ్యుల వివరాలు కూడా తెలుసుకుని స్థానిక ఎమ్మెల్యే, డీఆర్‌డిఓ, డిప్యూటి సీఈఓలకు నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు. ఆమె మరణం బాధాకరం అని ఎంపిడిఓ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిడిఓ వెంట టెక్నికల్ అసిస్టెంట్ సునీత. టి. వేలాద్రి, రవి, పుల్లయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తాం.. సర్పంచ్, ఉప సర్పంచ్..

ఉపాధి పనికి వెళ్ళి వడదెబ్బతో మృతిచెందిన తడికమళ్ళ తిరుపతమ్మ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించిన అనంతరం జరిగిన సంఘటనతో కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ఆ కుటుంబానికి ఆమే పెద్ద దిక్కని ఈ విషయాన్ని ఇప్పటికే ఉన్నతాధికారులతో మాట్లాడగా వారు కూడా స్పందించారని గుర్తు చేశారు.





# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### ఇరువురికి తీవ్ర గాయాలు

### కేసు నమోదు చేసిన పోలీసులు

*కామేపల్లి, మే 10 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామ శివారులో ఆదివారం చోటు చేసు కుంది.అందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉ న్నాయి.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామానికి చెం దిన డీసీఎం డ్రైవర్ సత్తి గోపితన వాహనం లో క్యాబిన్ లో అదే గ్రామానికి చెందిన పోతురాజు వెంకన్న, జక్కుల లింగయ్య, భయ్యా వీరస్వామి లను ఎక్కించుకొని ఇల్లందులో పాత ఇనుప సామాన్లు లారీలో లోడ్ చేయుటకు కూలీ పనికి తీసుకు వెళ్తున్నాడు.డ్రైవర్ గోపి డీసీఎం వాహనమును అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వెళ్తుండగా క్యాబిన్లో ఉన్న ముగ్గురు భయంతో నెమ్మదిగా నడపమని కోరినప్పటికీ అ తను వినిపించుకోలేదు.అతివేగంగా,అజాగ్రత్తగా వాహనం నడుపుతూ సడెన్ గా బ్రేక్ వేయడంతో క్యాబిన్లో ఉన్న పోతు రాజు వెంకన్న, జక్కుల లింగయ్య, భయ్యా వీరస్వామి ఎగిరి రోడ్డుపై కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 లో ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ పోతురాజు వెంకన్న (58) మృతి చెందా డు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య లక్ష్మీ ్మకాంత స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఎస్సై పి.శ్రీకాంత్ సారథ్యంలో ఈ ప్రమాదానికి కారకుడైన డీసీఎం డ్రైవర్ సత్తి గోపి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కాని స్టేబుల్ జి.హరి తెలిపారు.








# మండలంలో బాలిక అదృశ్యం...

*తంద్రుగొండ ప్రభాతవార్త*

చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామపంచాయతీ ఎర్రబోడు గ్రామం నుండి ఒక బాలిక అదృశ్యం పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు వివరాల్లోనికి వెళ్తే ఎర్రబోడు గ్రామానికి చెందిన రవ్వ రవి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అతని మేనకోడలు మడకం మనీషా, తండ్రి పేరు : బోంజా, వయసు : 17 సంవత్సరాలు, అను బాలిక సుమారు ఐదు నెలల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా నుండి ఎర్రబోడు గ్రామానికి వచ్చి, రవ్వ రవి ఇంటి వద్ద ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ ఉండేది. తేదీ : 04.05.2026 నాడు సాయంత్రం సుమారు 04:00 గంటల సమయంలో,“ తల్లిదండ్రుల వద్దకు వెళుతున్నాను” అని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయింది. ఆ తర్వాత మనీషా తన తల్లిదండ్రుల ఇంటికి కూడా వెళ్లలేదని తెలిసింది. కనిపించకుండా పోయిన మనీషా నలుపు రంగు కలిగి, ఎత్తు సుమారు 5!! అడుగులు ఉంటుంది. ఇంటి నుండి వెళ్లినప్పుడు తెలుపు రంగుపై నలుపు గళ్ళు గల టాప్ మరియు పసుపు రంగు ప్యాంటు ధరించి ఉంది. ఈ విషయంపై చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడమైనదిపోలీసులు తెలిపారు . బాలిక గురించి ఎవరికైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌కు లేదా సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చంద్రుగొండ పి.ఎస్. వారికి సమాచారం ఇవ్వగలరు.పోలీసులు తెలిపారు



# పామాయిల్ తోట దహనంపై కేసు నమోదు

*అశ్వాపురం, ప్రభాతవార్త మే 10:*

అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెం గ్రామంలో పామాయిల్ తోట



దహనంపై కేసు నమోదు చేశామని అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు.కుమ్మరిగూడెం గ్రామంలో పాయం రాజారావు అనే రైతు తన ప్రత్తి చేను ను నరికి నిప్పు అంటించటంతో ప్రక్కనే ఉన్న పాయం నరసింహారావు కు చెందిన పామాయిల్ తోట కూడా దగ్ధం అయి పూర్తి గా కాలిపోయింది.పామాయిల్ పంట తో పాటు తోటకు సంబంధించిన డ్రిప్ వ్యవస్థ,పైపులు కాలిపోయినది.ఇట్టి సంఘటనకు సంబంధించి సుమారు మూడు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధిత రైతు పాయం నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*భద్రాచలం, క్రైమ్ ప్రభాతవార్త :*

భద్రాచలంలో ఆదివారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ భద్రాచలం పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్ ప్రవీణ్ అనే వ్యక్తిదిగా గుర్తించి స్టేషన్‌కు తరలించారు. అలాగే ట్రాక్టర్‌పై ఎస్సై శ్యాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పొడియం కామయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

- సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
దుమ్ముగూడెం మండలం రామారావుపేట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ కార్యకర్త పోడియం కామయ్య చిత్రపటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య సీనియర్ నాయకుడు చంద్రయ్య పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ రామారావు పేట ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో కామయ్య ఎనలేని ఉద్యమ పోరాటాల్లో ఈ ప్రాంత ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం పనిచేశారని అందుకని వారి స్ఫూర్తితో నేటితరం యువత పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు పోడు భూమి మరియు భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు ఇవ్వాలని పోరాటంలో ముందుండి ఎర్రజెండాల తో ఉద్యమాలు చేసిన మంచి నాయకుడు కార్యకర్త అని ఈ సందర్భంగా గుర్తు చేశారుఈ ప్రాంతంలో త్రాగునీరు సాగునీరు విద్య వైద్యం కోసం సీతారాంపురం నుండి



రామారావు పేట వరకు రోడ్డు వేయాలని పోరాటం చేసిన నాయకుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోడి శ్రీనివాసరావు జి ఎస్ పి రాష్ట్ర నాయకులు పాయం సత్యనారాయణ పర్ణశాల మాజీ ఎంపీటీసీ తెల్లం భీమరాజ్ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు మడకం మహేంద్రనాథ్ మాజీ సర్పంచ్ వర్సా చిన్నారావు స్థానిక ఉప సర్పంచ్ కారం శ్రీను సోడి వీరస్వామి బొజ్జి సీతారాములు కుర్సం ధర్మరాజు బ్రహ్మయ్య సరియం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




# వ్యవసాయ పనులకు వెళ్లే రహదారి పునర్నిర్మాణం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల పరిధిలోని బైరాగులపాడు నుండి పెద్ద చెరువుకు రైతులు వెళ్లే రహదారి తన పొలంలో ఉందంటూ ఒక రైతు ఆ రహదారిని ఇటీవల తొలగించాడు దీనిపై స్థానిక రైతులు దుమ్ముగూడెం తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ అట్టి రహదారిని పరిశీలించారు సంబంధిత రైతుతో మాట్లాడి ఎప్పటినుండో ఉంటున్న రహదారిని అనుమతి లేకుండా తవ్వడం సరికాదని రహదారిని పునర్ నిర్మించాలని ఆ రైతును ఆదేశించారు దీంతో సంబంధిత రైతు తొలగించిన రహదారి పై గ్రావెల్ ను పోసి రహదారిని పునర్నిర్మించారు దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు సమస్యను పరిష్కరించిన తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ కు కృతజ్ఞతలు



తెలిపారు.

# కొత్త తండాలో గాలి దుమ్ము బీభత్సం

- 8 కుటుంబాల ఇళ్లు ధ్వంసం
- బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించాలి
- సర్పంచ్ బోళ్ల సైదమ్మ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



బూర్గం పహాడ్ మండల పరిధిలోని టేకులచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండా గ్రామంలో శనివారం సాయంత్రం వీచిన ఈదురుగాలులు, దుమ్ము తుఫాన్ బీభత్సం సృష్టించాయి. గాలుల ధాటికి గిరిజన కుటుంబాలకు చెందిన 8 ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయి, గోడలు కూలిపోయాయి.నష్టపోయిన కుటుంబాల వివరాలు జమ్ముల సునీత



,పుట్టపర్తి లక్ష్మి,జమ్ముల సాలమ్మ ,బాణావతి సిరి,ఇస్లావత్ పార్వతి,తేజావత్ ద్వాలి,శాందవత్ మీనా,తేజవత్ అరుణ,బాధిత కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇంట్లోని సామాన్లు, ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వేగంతో వీచిన గాలులకు రేకుల షెడ్లు, పూరి గుడిసెలు నేలమట్టమయ్యాయి.సంఘటన స్థలాన్ని స్థానిక సర్పంచి బోళ్ల సైదమ్మ ఉప సర్పంచ్ రవి,లతో వార్డు సభ్యులు తో కలిసి సందర్శించారు. చరవాణి ద్వారా రెవెన్యూ వారికి సమాచారం అందించారు, పూర్తి వివరాలు చరవాణి ద్వారా తెలియజేశారు. నష్టాన్ని అంచనా వేసి బాధితులకు తక్షణ సాయం అందించాలని, పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చొరవ తీసుకొని బాధ్యత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వం ద్వారా తక్షణ సాయం అందించాలని ఆమె కోరారుఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోళ్ళ శ్రీశైలం, రాఘవమ్మ జక్కుల సునీత, కుప్రియ, వీరన్న, నాయకులు పాండవుల దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు రూ.3 లక్షల విలువైన బంగారు తులసీదళాలు అందజేత

- స్వామి వారి మూలవరులకు ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:**



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం సందర్భంగా అంతరాలయంలో ఆర్జిత సేవలో భాగంగా ప్రత్యేక అభిషేకం, స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అదేవిధంగా భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి హైదరాబాద్‌కు చెందిన కుందకుంట శ్రీకాంత్, నీలిమ దంపతులు సుమారు రూ.3 లక్షలు విలువ గల రాగిపై బంగారు పూతతో తయారు చేసిన 108 తులసీ దళాలను విరాళంగా అందజేశారు. వీరు తొలుత ఆలయంలో స్వామి వారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకులు కత్తి శ్రీనివాస్, లింగాల సాయిబాబాలకు అందజేశారు.



# అమరుల ఆదర్శంగా ఉద్యమాలు నిర్మించాలి

- వేముల ఆశయాల సాధన దిశగా పునరంకితమవుదాం
- కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు

**పాల్వంచ టౌన్, మే 10 ప్రభాతవార్త:**
సీపిఐ మాజీ పట్టణ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు ఆశయాల సాధన దిశగా పునరంకితమవుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం వేముల స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన సంస్కరణ సభలో కూనంనేని మాట్లాడుతూ తుదిశ్వాస వరకు ప్రజలకోసం పనిచేసిన అమరుల ఆదర్శంగా ప్రజాసమస్యలపై ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. వేముల వెంకటేశ్వర్లు లేని లోటు కుటుంబానికే కాక పార్టీ కూడా తీరనిలోటు అని అన్నారు. అనునిత్యం ప్రజల సమస్యలపై స్పందిస్తూ పాల్వంచ పట్టణ ప్రాంతంలో సిపిఐ విస్తరణకు వేముల చేసిన కృషి మరవలేనిది అన్నారు. త్యాగధనులు అందించిన ఎర్రజెండాని పాల్వంచ ప్రాంతంలో సగర్వంగా నిలబెడదామని, కుటుంబ సభ్యులకు అండగా



కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, దుగ్గిరాల సుధాకర్, నిమ్మల రాంబాబు, వీ కొండలరావు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, బీవీ సత్యనారాయణ మరియు వేముల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గిరిజన దర్బార్... ప్రజావాణి

**భద్రాచలం, ప్రభాతవార్త:**
భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన దర్బార్, సబ్‌కలెక్టరు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు అధికారులంతా సకాలంలో హాజరై వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే వారి వద్ద నుంచి వినతి పత్రాలు స్వీకరించడంతో పాటు వాటిని సకాలంలో పరిష్కరించేందుకు



చర్యలు చేపట్టాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ పేర్కొన్నారు. ప్రజలు తమ విజ్ఞాపన పత్రాలు, తగిన ధృవీకరణ పత్రాలతో రావాలని కోరారు.

# పవిత్ర గోదావరి నదికి హారతి సమర్పణ

**భద్రాచలం, కల్చరల్ ప్రభాతవార్త:**



భద్రాచలంలోని పవిత్ర గోదావరి నదికి ఆదివారం నదీ హారతి సమర్పించారు. తొలుత గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే వెలిగింప చేసి, భక్తులు స్పృశించిన పూజా ద్రవ్యాలతో, శ్రీరాముని కి, గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి లోక కళ్యాణార్థం హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సత్య ప్రసాద్ శర్మ, రామాచార్యులు, ఫణి కుమార్ శర్మ, తేజ శర్మ, కృష్ణ శర్మ హారతులు సమర్పించగా,స్వచ్ఛంద సంస్థలు, స్థానికులు మరియు , అధిక సంఖ్యలోభక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణం నుండి భారీగా తరలిన బిజెపి కార్యకర్తలు



చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి బహిరంగ సభకు ఆదివారం చొప్పదండి పట్టణం నుండి భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా తరలివెళ్లారు. దేశ అభివృద్ధి, జాతీయత, పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మోదీ గారికి మద్దతుగా కార్యకర్తలు నినాదాలతో సభ ప్రాంగణాన్ని కిక్కిరిసేలా చేశారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణ బీజేపీ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. మోదీ గారి నాయకత్వంలో దేశం ప్రపంచ స్థాయిలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. చొప్పదండి పట్టణం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనడం పార్టీ బలోపేతానికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గుండేటి శివశంకర్ ,జిల్లా బి జె వై ఎం నాయకులు మంచికట్ల మల్లేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూప్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరగొండ తిరుపతి,ఉపదెక్షులు తడూరి రామకృష్ణ,అనుకారిసాయికృష్ణ,యువమోర్చా అధ్యక్షులు గంగు సంపత్, కార్యదర్శులు కోటగిరి ప్రశాంత్,అర్ధవెల్లి శ్రీనివాస్,కోశాధికారి దండే మహేష్,మహిళా మోర్చా అదేక్షురాలు పెంచికల రమాదేవి మరియు సంతోష్ గుప్తా,తడూరి శివకృష్ణ ,ఎగుర్ల అంజయ్య పాల్గొన్నారు.

## అంజన్నకు భద్రాద్రి రాములోరి పట్టు వస్త్రాలు



మల్యాల/ ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి, ఈ సందర్భంగా శ్రీ స్వామివారి సన్నిధిలో స్వస్తి వచనము, రక్షాబంధనము, రుత్విక్ వరనం ,అరుని మదనము ,దేవతారాధన, దేవతాహ్వానము, యాగశాల ప్రవేశము, అగ్ని ప్రతిష్ట హవనము, శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలను సహస్రనామార్చన, పారాయణములను తదితర వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కాగా,స్వామి వారి జయంతి వేడుకల సందర్భంగా భద్రాచలం శ్రీ రామ చంద్ర స్వామి ఆలయం తరఫున భద్రాచలం ఆలయ ఈవో దామోదర్ పట్టు వస్త్రాలను తీసుకురాగా, అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పట్టు వస్త్రాలను ఆలయం కు తీసుకురాగా ఆలయ అధికారులు అర్చకులు భక్తులు డప్పు చప్పుళ్ళ మంగళ వాయిద్యాల నడుమ ఘన స్వాగతం పలికి అనంతరం వేద మంత్రోచ్ఛరణల మధ్య శోభాయాత్ర నిర్వహించి శేష వస్త్రాలను ఆలయ ఈవో అంజనారెడ్డి, స్థానాచార్యులు కపిందర్ లు స్వీకరించారు, ఈ సందర్భంగా జరిగిన భారీ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు పెద్ద ఎత్తున జైశ్రీరామ్,,, జై హనుమాన్ నినాదాలతో మార్మోగించారు, అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, భద్రాచలం ఆలయ ఈవో దామోదర్ లు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం లడ్డు ప్రసాదం అందించి సత్కరించారు, జయంతి పురస్కరించుకొని చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాల తో పాటు దీక్ష పళ్ళ రాకతో కొండగట్టు ఆలయ పరిసరాల న్నీ ఆధ్యాత్మిక శోభతో కలకలలాడాయి, మూడు రోజులపాటు ఆలయంలో గల యాగశాలలో అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలతో పాటు త్రయాన్హిక హోమాలు ప్రత్యేక పూజలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు, ఇదిలా ఉండగా, జయంతి సందర్భంగా మొదటి రోజు ఆలయంలో శ్రీ స్వామి వారాలకు విశేష ప్రత్యేక పూజలతో ప్రారంభం కాగా, భక్తులు నెమ్మదిగా కొండపైకి తరలివస్తున్నారు, స్వామి వారి జయంతి మంగళవారం రోజు ఉన్న సోమవారం నుండి భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు, అయితే ఆలయంలో భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు కానందున భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు, అధికారులు నెమ్మదిగా పనులు చేపట్టడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని పలువురు వాపోయారు,

## బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలి

రామడుగు, ప్రభాతవార్త :



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒక మైనర్ 17 సంవత్సరముల బాలికతో మంత్రి కొడుకు బండి భగీరథ్ అసభ్యకరంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు. బాలికను మోసం ఇలాంటి వాళ్లను ఊరికనే వదిలేయకూడదని, బాలికలు అంటే అంత చిన్న చూపా.. అని ప్రశ్నించారు. ఒక ఉన్నతమైన పదవిలో ఉండి కొడుక్కి ఇలాంటి బుద్ధులు నేర్పించడం సరైనది కాదన్నారు. దీనిపై స్పందిస్తూ ఎంపీ పదవికి, మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలన్నారు. మైనర్ బాలికకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మోడీ సభకు భారీగా తరలిన బిజెపి కార్యకర్తలు

చొప్పదండి,ప్రభాతవార్త:



భారత ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ హైదరాబాదులోని మరేడు గ్రౌండ్లో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరగనున్నందున చొప్పదండి మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. మోడీ నాయకత్వంలో అభివృద్ధి భారత్, బలమైన నాయకత్వం, వికసిత భారత్ నినాదాలతో దేశం సగర్వంగా ముందుకు వెళుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, మండల బిజెపి అధ్యక్షులు మొగిలి మహేష్ లు పేర్కొన్నారు. చొప్పదండి నుండి వివిధ గ్రామాల నుండి వాహనాలలో తరలివచ్చి చొప్పదండి రాష్ట్ర రహదారి పై జెండాను ఊపి బిజెపి నేతలు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## రైస్ మిల్లులు రైతులను ఇబ్బందులు పెడితే వారందరిపై కేసులు పెడతాం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

నిన్నటి నుంచి జిల్లా వ్యాప్తంగా మూడు జిల్లాల జిల్లా కలెక్టర్లతో మాట్లాడటం జరిగింది, చాలాచోట్ల కొన్నిచోట్ల 43 కిలోలు అనుమతి



ఇవ్వటం జరుగుతుందని దుష్ప్రచారం చేయటం జరుగుతుంది కానీ ఎక్కడ కూడా 43 కిలోలకు అనుమతి లేదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కొంతమంది రైతులు 43 కిలోలంటూ నా దృష్టికి తీసుకువచ్చారు కానీ ఎక్కడ కూడా 43 కిలోలకు అనుమతి లేదు రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరిగే పరిస్థితి లేదు, నేను కూడా రేపటినుండి ప్రతి రైస్ మిల్లును విసిట్ చేయడం జరుగుతుంది. ఎవరైనా రైస్ మిల్లులు రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే వారిపై కేసులు పెట్టడం జరుగుతుంది, అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టడానికి కూడా వెనుకాడబోమని సత్యం హెచ్చరించారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, రైతుల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుంది తప్ప, రైతు వ్యతిరేక విధానాలను అవలంబించమని సత్యం పేర్కొన్నారు. అలాగే పలు కొనుగోలు కేంద్రాలలో గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా కొనడం జరుగుతుందని, ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, రైతులు అధైర్య పడవద్దని తప్పకుండా వారి ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జిపిఎస్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో ధాన్యం కొనుగోళ్లలో కొంతవరకు జాప్యం జరుగుతుందని, కానీ ఈ విధానం వల్ల రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా లాభం జరుగుతుందన్నారు. కోతలు, కాటింగులు లేకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కొనుగోళ్లు చేపట్టడం జరుగుతుందని సత్యం పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కాలంలో కూడా ఇలాంటి దాడులు లేవు

చొప్పదండి,ప్రభాతవార్త:

అంత పెద్ద తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాంటి పైశాచిక దాడులను చూడలేదని, కానీ బిజెపి నేతలు గుండాల వ్యవహరించి ఏకంగా ఒక మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇంటిపై దాడి చేయడం పైసాచికమైనని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రవీందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా అనే ధ్యాస లేకుండా ఒక కేంద్రమంత్రి హోదాలో ఉండి వారి అనుచరుల చేత ఇలాంటి దాడులు చేయించడం ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చే పరిణామమని, ప్రజలకు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన



కేంద్ర మంత్రి అనుచరులే ఇలా విధ్వంసాలకు పాల్పడుతుంటే, ఇక ప్రజల ప్రాణాలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ముఖ్య నేతలు కే టి ఆర్, హరీష్ రావు లపై బిజెపి, కాంగ్రెస్ నేతలు వారి నోటికి వచ్చిన విధంగా బూతులు తిట్టుతూ, నానా హంగామా చేస్తూ వారికి ఇష్టం వచ్చిన రీతిలో ప్రసంగాలు ఇస్తూ ముఖ్య నేతలపై బండ బూతులు తిడుతుంటే బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు చూస్తూ ఊరుకుండే ప్రసక్తే లేదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే అదే స్థాయిలో తాము సమాధానం చెప్పాల్సి ఉంటుందని రవీందర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజా క్షేత్రంలో దాడులు చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని, చట్టాన్ని కాపాడాలని రవీందర్ రెడ్డి కోరారు.

## నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



మునిసిపాలిటీ చొప్పదండి పట్టణంలోని ఆరవ వార్డు పరిధిలో నివాసం ఉంటున్న నిరుపేద కడ మంచి రమేష్ అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు రామకృష్ణ సేవా సమితిని సంప్రదించగా ఆదివారం రామకృష్ణ సేవా సమితి చొప్పదండి ద్వారా నిర్వహిస్తున్నటువంటి నిరుపేదల అంత్యక్రియల ఆర్థిక సహాయం లో భాగంగా రామకృష్ణ సేవా సమితి దాత తాటిపల్లి అజిత్ చంద్ర స్పందించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకన్న, సభ్యులు వడకంటి కృష్ణ, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కాగ్ని చాంప్ స్కాలర్షిప్ లో రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు

చొప్పదండి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని రేవెల్లి గ్రామానికి చెందిన మావురం యువన అగ్ని చాంప్ స్కాలర్షిప్ 2026 లో తెలంగాణ రాష్ట్ర స్థా యి లో ప్రథమ ర్యాం కును సాధించింది. మే 9న హైదరాబాదులో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన కాగ్ని చాంప్ స్కాలర్షిప్ కై రాష్ట్రవ్యాప్తంగా 1,12,733 మంది విద్యార్థులు పాల్గొని పోటీ పడగా అందులో యువన మొదటి స్థానం దక్కించుకుంది. ఒక సంవత్సరానికి ఒక లక్ష రూపాయల చొప్పున 12వ తరగతి వరకు 100 శాతం ట్యూషన్ ఫీజు రియంబర్స్మెంట్ గా యువ నాకు అందం ఉన్నాయి. ఈ పురస్కారాన్ని హైదరాబాదులోని టీ హబ్ వేదికగా జరిగిన కార్యక్రమంలో లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ, కాగ్నిటివ్ స్కోర్ సీఈవో చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని యువనా అందుకుంది. ఒకే పరీక్ష ద్వారా 8వ తరగతి నుండి ఇంటర్ వరకు నిరంతర ఆర్థిక సహాయం అందించే ఈ స్కాలర్షిప్ సాధించి, యువనా అనేకమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ అద్భుత ప్రతిభను కనబరిచిన యువనా ను పలువురు ప్రముఖులు అభినందించారు.

## జిల్లా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో రాష్ట్ర కార్యదర్శి వి కొండలరావు**

**పాల్వంచ టౌన్, మే 10 ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పి యన్ యం రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం సి ఆర్ భవన్ ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు మాట్లాడుతూ.. 2026 మే 25,26 న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభల ను, మే 13 పాల్వంచ లో జరిగే జిల్లా మహాసభల ను




జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు శనిగారపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు వీసంశెట్టి విశ్వేశ్వరావు, జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మల రాంబాబు, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రావు, పద్మజ, సుధాకర్, నాగేశ్వరరావు,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## తుఫాను గాలులతో భారీ నష్టం.. యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

**పాల్వంచ టౌన్, మే 10,ప్రభాతవార్త :**
మే 9వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో వచ్చిన భారీ తుఫాను గాలులతో కూడిన వర్షానికి ములకలపల్లి,పాల్వంచ మండలాల్లో భారీ వృక్షాలు నేలకూలి విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగింది.ములకలపల్లి మండలంలోని సీతారాంపురం,పూసగూడెం, సీతయ్యగూడెం గ్రామాల్లో సుమారు 15 విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.అలాగే పాల్వంచ మండలంలోని నాగారం,తోగూడెం, సూరారం,పాండురంగాపురం, రంగాపురం గ్రామాల్లో 23 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి.పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీ, హమాలి కాలనీ, రామ్‌నగర్, పేట చెరువు, శేఖరం బంజర ప్రాంతాల్లో మరో 10 విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జగన్నాథపురం గ్రామంలోని పెద్దమ్మగుడి ప్రాంగణంలో భారీ వృక్షం విద్యుత్ వైర్లపై పడటంతో సరఫరా వ్యవస్థకు మరింత



నష్టం వాటిల్లింది.సమాచారం అందుకున్న వెంటనే టీ జీ ఎన్ పి డి సి ఎల్ పాల్వంచ, ములకలపల్లి విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తమై యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టారు. కాంట్రాక్టర్ల సహాయంతో యంత్రాలను వినియోగించి విరిగిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్



లైన్లను పునరుద్ధరించారు.ఈరోజు సాయంత్రం 5 గంటల వరకు అన్ని ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరించినట్లు ఏ డి ఈ రహీముల్ హుస్సేన్ తెలిపారు. విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించి సరఫరాను పునరుద్ధరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను సందర్శించిన రజాక్

**రుద్రంపూర్, మే 10 ప్రభాతవార్త:**



రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు సంబంధించి సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించడం



జరిగింది. సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో పాల్గొన్న పిల్లలతో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఫెసిలిటీస్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రౌండ్ ను పరిశీలించి గ్రౌండ్ లో ఉన్న పిల్లలు అన్ని వసతులు బాగా ఉన్నాయని వారు హర్షం వ్యక్తం చేస్తూ ప్రతిసారి లాగే ఈసారి కూడా అన్ని స్పోర్ట్స్ సంబంధించి అన్ని ఏర్పాటు చేయడంలో సింగరేణి సంస్థ సహకారాలు ఉన్నాయని అక్కడున్న వాకర్స్ కూడా హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ భీముడు, కోచ్ లు, స్పోర్ట్స్ పర్సన్స్,వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ప్రేమకు సాటి లేదు.....

**పాల్వంచ టౌన్ ,మే 10,ప్రభాతవార్త:**
అమ్మ.. ఈ చిన్న మాటలోనే అనంతమైన ప్రేమ, త్యాగం,ఆప్యాయత దాగి ఉంటాయి.ఈ ప్రపంచంలో కల్మషం లేని ప్రేమ ఏదైనా ఉంటే అది తల్లి ప్రేమ మాత్రమే.తన సంతోషాలను పక్కన పెట్టి పిల్లల ఆనందం కోసం జీవితాంతం కష్టపడేది అమ్మే.మన కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి జన్మనిచ్చే తల్లి,ఈ లోకంలో కనిపించే ప్రత్యక్ష దైవం. పిల్లల కష్టాల్లో అండగా నిలబడి, విజయాల్లో ఆనందపడేది అమ్మ మాత్రమే.చిన్ననాటి నుండి ప్రతి అడుగులో మనకు తోడుగా నిలిచి జీవితానికి మార్గదర్శకురాలిగా నిలుస్తుంది.కాలం మారుతున్న కొద్దీ కొందరు తల్లిదండ్రులను భారం అనుకోవడం బాధాకరం.పిల్లల కోసం జీవితమంతా అంకితం చేసిన తల్లిని వృద్ధాశ్రమాలకు పంపించడం సమాజం ఆలోచించాల్సిన విషయం.తల్లి చేసిన త్యాగానికి ప్రతిఫలం ప్రేమ, గౌరవం మాత్రమే కావాలి.అమ్మ అనేది కేవలం ఒక పదం కాదు.. అది ఒక భావోద్వేగం, ఒక నమ్మకం,ఒక జీవిత ఆధారం.ప్రతి మనిషి జీవితంలో తల్లి స్థానం ఎప్పటికీ ప్రత్యేకమే.ఈ సందర్భంగా సమాచార గ్రూప్ సభ్యులందరికీ "మాతృ దినోత్సవ" శుభాకాంక్షలు.






## సమస్యల వలయంలో 39వ డివిజన్

**- కార్పొరేటర్ అందుబాటులో లేరని కాంగ్రెస్ నాయకుల విమర్శలు**

**పాల్వంచ టౌన్, మే 10,ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 39వ డివిజన్ సమస్యల వలయంలో చిక్కుకుపోయిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల వెంకటేశ్వరరావు ఆరోపించారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాలను కలిపి ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లో ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా అలాగే మిగిలిపోతున్నాయని విమర్శించారు.39వ డివిజన్ కార్పొరేటర్ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, స్థానిక ప్రజలకు అసలు కార్పొరేటర్ ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. నల్లాల లీకేజీలు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను కమిషనర్ లేదా అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలంటే ఫోన్లు కూడా లిఫ్ట్ చేయడం లేదని ఆరోపించారు.ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత కార్పొరేటర్ డివిజన్‌లో కనిపించడం లేదని వెంకటేశ్వరరావు విమర్శించారు. ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి ఎవరిని సంప్రదించాలో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ఇంటి పన్ను, నల్లా పన్నులు మాత్రం అధికారులు కఠినంగా వసూలు చేస్తున్నారని, కానీ ప్రజా సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.కార్యాలయానికి వెళ్లి ఏఈని కలిస్తే "మీ కార్పొరేటర్‌కు సమస్యలు చెప్పండి" అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని తెలిపారు. కార్పొరేటర్ అందుబాటులో లేకపోవడం, అధికారులు స్పందించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజా సమస్యలను పట్టించుకోని కార్పొరేటర్, అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. డివిజన్ ప్రజలకు సేవ చేయలేని పరిస్థితి ఉంటే సంబంధిత కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని వెంకటేశ్వరరావు ఘాటుగా వ్యాఖ్యానించారు.

## తెలంగాణ కిక్‌బాక్సింగ్ పోటీలలో అబ్దుల్ నుమాన్‌కు ప్రథమ స్థానం

**పాల్వంచ టౌన్, మే 10,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన అబ్దుల్ నుమాన్‌కు పలువురు అభినందనలు తెలిపారు. కఠిన సాధన, పట్టుదల మరియు క్రీడాపట్ల ఉన్న అంకితభావంతో ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని కొనియాడారు.ఈ సందర్భంగా కోచ్‌లు, క్రీడా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ అబ్దుల్ నుమాన్ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. యువత క్రీడల వైపు ఆకర్షితులవడానికి ఆయన విజయాలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అబ్దుల్ నుమాన్ మాట్లాడుతూ తన విజయానికి కుటుంబ సభ్యులు, కోచ్‌లు, స్నేహితుల ప్రోత్సాహమే ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచేందుకు కృషి కొనసాగిస్తానని చెప్పారు.



# ముదిగొండ కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి బాణాపురం నాయకుల ఘన సన్మానం

– విధేయుడికి దక్కిన గౌరవంగా వర్ణించిన కళ్యాణం రాంబాబు

ముదిగొండ ప్రభాతవార్త:



ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన గుడిపూడి బుచ్చి రామయ్యను బాణాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా, కలుపుకుపోయే తత్వం కలిగిన నాయకుడిగా, మండల కేంద్రంలో పార్టీకి వెన్నెముకగా నిలిచే మనసున్న వ్యక్తిగా గుడిపూడి బుచ్చి రామయ్య గుర్తింపు పొందారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన సేవలు మరింత ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో బాణాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు కళ్యాణం రాంబాబు, ఆత్మకూరి ఉపేందర్, మరికంటి బాబు, చట్టుకొండలు, అబ్దుల్ సలాం, బెందు దాసు, సురుగు వెంకటేశ్వర్లు, కొలిచలం రామారావు, తదితరులు పాల్గొన్నారు.




# వివాహ వేడుకలకు హాజరైన మంత్రి పొంగులేటి

– సమస్యలపై మంత్రికి పిఆర్టియు వినతి పత్రం

మధిర మే 10 ప్రభాతవార్త :



రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం మధిర నియోజకవర్గ కేంద్రంలో పర్యటించారు. పట్టణంలో పివిఆర్ కళ్యాణ మండపంలో, దెందుకూరు లోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకలకు ఆయన హాజరయ్యారు. అనంతరం మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దినేనిగూడెం సొసైటీ చైర్మన్ కటికల సీతారామరెడ్డి స్వగృహానికి వెళ్లి ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న ఆయన భార్యను పరామర్శించారు. మధిర పర్యటనకు వచ్చిన ఆయనకు జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. కోట రాంబాబు నాయకత్వంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పిఆర్టియు నాయకుల వినతిపత్రం : మధిర కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ఆర్. రంగారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రేగళ్ల బ్రహ్మారెడ్డి తో కూడిన నాయకుల బృందం ఉపాధ్యాయ సమస్యల పై వినతి పత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయం తో ఉన్నదన్నారు.

# ప్రజల మదిలో నిలిచిన నాయకుడు భట్టి విక్రమార్క

– ఇల్లందులపాడులో చైర్ పర్సన్ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

మధిర మే 10 ప్రభాతవార్త:



20 ఏళ్లుగా మధిర నియోజకవర్గ ప్రజల మదిలో సుస్థిరమైన స్థానాన్ని సాధించిన నాయకుడిగా ప్రజాప్రతినిధిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఉన్నారని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్కల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఇల్లందులపాడు గ్రామంలో నాయకులు అభిమానులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయడంతో పాటు ప్రతి ప్రతి నీటి బొట్టు ను ఒడిసిపెట్టి ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగే విధంగా కృషిచేసి అపర భగీరధుడుగా నిలిచిపోయారని అన్నారు. ప్రస్తుతం డిప్యూటీ సీఎం హోదాలో నియోజకవర్గాన్ని, మధిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అగ్రభాగాలు నిలిపేందుకు కోట్లాది రూపాయల నిధులను విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. భట్టి విక్రమార్క నందిని దంపతులు నిండు నూరేళ్ళ సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమెతోపాటు నాయకులు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చావా సత్యనారాయణ,సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరావు, వాసిరెడ్డి నాగేశ్వరావు,తాళ్లూరి రాధా కుమార్,నంద్రు శ్రీను, కంభంపాటి మురళి,చావా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు "నవశకం" ఘన సన్మానం

– నవశకం ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం...

మధిర మే 10 ప్రభాతవార్త:



పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనపరచిన విద్యార్థులను నవశకం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. పట్టణంలోని కెవిఆర్ హస్పిటల్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలలో మొదటి ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ వైద్యులు డా. కోట రాంబాబు హాజరై విద్యార్థులను సన్మానించి వారికి షీల్డ్ ప్రధానం చేశారు. పదవ తరగతి ఫలితాల్లో మారుమూల గ్రామాల విద్యార్థులే అత్యధికంగా ప్రతిభ కనబరిచారు అటువంటి విద్యార్థులును సన్మానించి ప్రోత్సహించడం వల్ల వారు మరింత ప్రకాశవంతమవుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నవ శకం ఫౌండర్ మేకల రమేష్, ఎం ఈ ఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిళ్ళపాటి పుల్లారావు,ఎర్రుపాలెం అధ్యక్షులు మారబత్తుల మోహనావు, మధిర అధ్యక్షులు సురేష్, బోనకల్ అధ్యక్షులు తోటపల్లి సురేష్, చింతకాని అధ్యక్షులు అంబేద్కర్ నాగరాజు, ముదిగొండ అధ్యక్షులు సైదులు, మోహన్, వేల్పుల పవన్, పుల్లారావు, గాంధీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్ కుమార్తె చెవులకుట్టు వేడుక ఘనంగా నిర్వహణ

పాల్వంచ టౌన్ , మే 10,ప్రభాతవార్త:



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్ గారాలపట్టి చెవులకుట్టు కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,ఆత్మీయుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ వేడుకకు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,అభిమానులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా,కార్యక్రమానికి హాజరైన వారు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన మధిర నాయకులు

మధిర మే 10 ప్రభాతవార్త :



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులను ఆదివారం హైదరాబాదులోని ప్రజాభవన్లో కలిసి మధిర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ సీఎం దంపతుల వివాహ వార్షికోత్సవంతో పాటు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పార్టీ మండల కమిటీ అధ్యక్షులు గా నియమితులైన నేపథ్యంలో మధిర మండలం పట్టణానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు నూతన అధ్యక్షులుగా నియమితులైన పారుపల్లి విజయ్ కుమార్ తలుపుల వెంకటేశ్వర్లు,ముదిగొండ మండల అధ్యక్షుడు గుడిపూడి బుచ్చిరామయ్య, తదితరులు కలిసి పుష్పగుచ్ఛలు అందజేసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. "కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, భావజాలానికి కట్టుబడి క్రమశిక్షణతో పని చేయాలి. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలి. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలనీ డిప్యూటీ సీఎం నాయకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి సూరంశెట్టి కిషోర్ కర్నాటి రామారావు చిట్టిబాబు బుల్లెద్దు రాజేందర్ తూమాటి నవీన్ రెడ్డి అనిల్ కుమార్ నెహ్రూ అద్దంకి రవి ఎస్ ఆర్ కె సాలిక సురేష్,కౌన్సిలర్లు రమణ నాయక్ వెంకట్రావు, ఏఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి తో పాటు పలువురు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ ప్రధాని మోదీ సభకు తరలిన బిజెపి శ్రేణులు

జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 10:



సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఆదివారం జరిగిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభకు జూలూరుపాడు మండలం నుంచి బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సభకు బయలుదేరిన బస్సుకు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రధాని సభకు తరలిన వారిలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, బిజెపి మండల అధ్యక్షులు భూక్య రమేష్, సిరిపురపు ప్రసాద్, నిమ్మటూరి రామారావు, బాలకిషన్, గోపాలరావు, రవి, బాబూలాల్, పురేటి వెంకటేశ్వర్లు, పురేటి శ్రీను పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# లేబర్ కోడ్‌లు రద్దుకై మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలి...

## - లేబర్ కోడ్‌ల విధి విధానాల పత్రాలు దగ్ధం

**కొత్తగూడెం టౌన్, మే 10 ప్రభాతవార్త:**
కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాటం ఆగదని, నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో లేబర్ కోడ్ ల విధి విధానాల ప్రతులను దగ్ధం చేయడం జరిగింది . ఈ నిరసన కార్యక్రమం లో ఏజే రమేష్ మాట్లాడుతూ... భారతదేశ కార్మిక వర్గంపై నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి హక్కులను హరించే పద్ధతిలో వ్యవహరిస్తున్న బిజెపి విధానాలను కార్మిక వర్గం పసిగట్టి పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు అయితే పనిగంటలు పెరుగుతాయని, చాలీచాలని జీతాలు సరిపుచ్చుకోవాలని, పారిశ్రామిక సంబంధాల హక్కులను కోల్పోతామని, పరిశ్రమలో పనిచేసే కార్మికులందరూ కట్టు బానిసల్లాగా తయారవుతారని అన్ని విధాలుగా నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కార్మిక వర్గం గొంతెత్తి నినదించి ఫిబ్రవరి 12 తేదీన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న తీరును బట్టి కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని ఇప్పటికైనా మార్చుకోవాలని, లేదంటే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఆగ్రహ జ్వాలకు బలి కావద్దని ఆయన అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఆలోచించకుండా బలవంతంగా కేంద్రంలో అధికారంలో ఉన్నామని ధీమాతో ఏమీ ఎవరూ చేయలేరని పొగరుబోతు తనంతో పరిపాలన సాగిస్తున్న రాక్షస బిజెపి విధానాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని ఆయన అన్నారు. కార్మిక శ్రమతోని ఉత్పత్తి చేస్తుంటే సంపద సృష్టికర్తలైన శ్రామిక వర్గాన్ని బానిసల్లాగా చేసి శ్రమ దోపిడీ చేయడానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకి అత్యంత విలువైన కార్మిక శ్రమను తాకట్టు పెడితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. బ్రిటిష్ కాలంలో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే అధికారం ఉందని విర్రవీగుతున్న బిజెపి మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా నేడు సమ్మె చేస్తున్న కార్మిక వర్గం దేశ ప్రజలపై భారాలు మోపుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని కార్మిక కర్షక ,మైత్రితో మోడీ విధానాలపై ప్రజలందరినీ చైతన్యపరిచి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. భారతదేశ శ్రామిక శక్తిని కార్పోరేట్లకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తే బ్రిటిష్ పాలకవర్గానికి పట్టిన గతే బిజెపి ప్రభుత్వానికి పడుతుందని ఆయన అన్నారు. మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మందా నరసింహా రావు, పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, జిల్లా కమిటీ సభ్యులు విక్కి బాలరాజు అంబాల దుర్గమ్మ, నందిపాటి రమేష్, రాజారావు, పప్పుల ప్రమోద్, సురం ఐలయ్య, శారద, గణేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.




# బండి సంజయ్‌ను మంత్రి పదవి నుండి తొలగించాలి

## - జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, మే 10 ప్రభాతవార్త:**
కేంద్ర హోం శాఖ సహాయమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బండి సంజయ్ తన కుమారుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసులో బాధిత కుటుంబ సభ్యులను బెదిరించారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుండి వెంటనే తొలగించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగాకామేష్ మాట్లాడుతూ మహిళల భద్రత, గౌరవం, న్యాయం వంటి అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న తరుణంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి సంబంధించిన కుటుంబ సభ్యుడిపై ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు రావడం అత్యంత విచారకరమన్నారు. బాధిత కుటుంబ సభ్యులను బెదిరించారనే వార్తలు ప్రజాస్వామ్య వ్యవస్థకు, న్యాయపరమైన ప్రక్రియలకు విఘాతం కలిగించే అంశమని పేర్కొన్నారు. ఇలాంటి సున్నితమైన కేసుల్లో రాజకీయ హోదాలు, అధికార ప్రభావం, వ్యక్తిగత పరిచయాలు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి నిష్పాక్షికంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తి రక్షణ కల్పించడంతో పాటు, కేసులో ఎవరైనా




దోషులుగా తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులనే రాజ్యాంగ సూత్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అధికారంలో ఉన్నవారికి వేరు, సామాన్య ప్రజలకు వేరు అనే విధానం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన అన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో రాజకీయ ప్రభావాలకు తావులేకుండా న్యాయం జరిగేలా ప్రభుత్వం వ్యవహరించాలని సూచించారు. దేశ ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన పదవుల్లో ఉన్నవారు తమపై లేదా తమ కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణల విషయంలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి ప్రదర్శించాలని అన్నారు. ఈకేసులో పూర్తి స్థాయి దర్యాప్తు జరిగి నిజాలు వెలుగులోకి రావాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు జేబీపీ తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# సుప్రీంకోర్టులోస్పెషల్ లీవ్ పిటిషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి

**పాల్వంచ టౌన్, మే 10 ప్రభాతవార్త:**
డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, గౌరవ రాష్ట్ర హైకోర్టు కూడా సానుకూల తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడం అధికారుల నిర్ణయం సరి కాదని పిఆర్టియు తెలంగాణ భావిస్తుంది. ఈ రకమైన చర్య భవిష్యత్తులో అనేక పరిణామాలకు దారి తీస్తుంది. 192004 కు ముందు నోటిఫికేషన్ జారీ చేసి, అనంతరం నియామకాలు పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింప జేయాలనే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం గౌరవ కోర్టు తీర్పును, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పక్కనపెట్టి సుప్రీంకోర్టును ఆశ్రయించడం ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేస్తోందన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికి, ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ ఎస్ఎల్పీ దాఖలు చేయడం



దురదృష్టకరమని విమర్శించారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు న్యాయంగా పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేసి, సుప్రీం కోర్టులో వేసిన ఎస్ఎల్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అధికారులు పాత పెన్షన్ విధానము మరియు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానంలో ఉన్న తేడాను ప్రభుత్వానికి వివరించడంలో విఫలమయ్యారని పి ఆర్ టి యు తెలంగాణ భావిస్తుంది. ప్రభుత్వాన్ని కూడా వెంటనే మేలు జరిగే ఈ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలుపరిచి సుప్రీంకోర్టులో వెళ్లడాన్ని విరమించుకోవాలని పిఆర్టియూ తెలంగాణ తెలంగాణ భద్రాద్రి జిల్లా డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు డి వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు రవి, జిల్లాప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరావు, కందుల కామేశ్వరరావు, వాసమళ్ళ శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఉద్యోగుల సంక్షేమమే సంస్థ లక్ష్యం...

## - సింగరేణి ప్రధాన హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

**కొత్తగూడెం, మే 10 ప్రభాతవార్త:**



సింగరేణిలో పని చేసే ఉద్యోగులు, కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సంస్థ పని చేస్తోంది. ప్రతినెలా సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తూ కార్మికులకు కార్పొరేట్ వైద్యం చేరువ చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. కార్డియాలజీ, న్యూరాలజీ, యురాలజి/ నేఫ్రోలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ శ్రీకర హాస్పిటల్, హైదరాబాద్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. విభాగాల వారీగా.. కార్డియాలజీ :28 మంది, గ్యాస్ట్రో ఎంట్రాలజీ :10 మంది, న్యూరాలజీ:24 మంది, యూరాలజీ/నేఫ్రో: 18 మంది కలిపి మొత్తం 80 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌ను డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్,మే 10,ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కేశవాపురం-జగన్నాధపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాలతో పాటు జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ కుటుంబాలను చల్లగా చూడాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలాగే భక్తులు అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, ఒడిబియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులు చెల్లించుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దర్శన క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.



# "తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- రైస్ మిల్లర్లు ధాన్యం స్వీకరణలో సహకరించాలి
- కొనుగోళ్ల వేగం పెంచేందుకు హమాలీల సంఖ్యను పెంచాలి
- నాణ్యతపై సందేహాలుంటే ముందుగా డీఎస్‌వోకు సమాచారం ఇవ్వాలి
- ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, మే 10, ప్రభాతవార్త:**

రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసుకునే సమయంలో "తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, మిల్లర్స్





అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సమీక్షి ంచారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "తాలు" పేరుతో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించరాదని స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిర్దిష్ట కారణాలు లేకుండా తిరస్కరించ వద్దని సూచించారు.ఏదైనా ధాన్యం ఎఫ్.ఏ.క్యూ. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదని భావించిన పక్షంలో, వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారికి (డీఎస్‌వో) సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమాచారం అందిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన సాంకేతిక సహాయ కమిటీని రైస్ మిల్లులకు పంపించి ధాన్యం నాణ్యతను పరిశీలిస్తామని తెలిపారు.సాంకేతిక కమిటీ నివేదికలో నాణ్యత ప్రమాణాలు లేవని నిర్ధారణ అయిన పక్షంలో మాత్రమే ధాన్యాన్ని తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు అందరూ ధాన్యం స్వీకరణలో సహకరించాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం కావాలంటే హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడకుండా ప్రతి రైస్ మిల్లర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## 10వ తరగతి పరీక్షల్లో టాపర్‌కు, ప్రధానోపాధ్యాయునికి నేడు పురస్కారాలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**





ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి మండల టాపర్గా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో సోమవారం వారికి ప్రతిభ పురస్కారాలు సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో మండల టాపర్గా నిలిచిన మాలోత్ అభిషేక్ అనే విద్యార్థి ఇంగ్లీష్ మీడియం లో 542 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు అలాగే ఉత్తమమైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులను తీర్చిదిద్దిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావుకు రవీంద్రభారతిలో సన్మానం చేయనున్నారు పాఠశాల నుండి పురస్కారాలు సన్మానాలు అందుకోనున్న విద్యార్థికి ప్రధానోపాధ్యాయుడికి పలువురు తోటి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# "అమ్మ ప్రేమలా.. రక్తదానం జీవదానం"

- తలసేమియా చిన్నారుల కోసం కదిలిన "ఖమ్మం" మానవత్వం..!
- మాతృదినోత్సవం వేళ ప్రాణదాతలుగా మారిన 50 మంది
- ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకులు



**ఖమ్మం వైద్య విభాగం, మే 10(ప్రభాతవార్త):**

అమ్మ అంటే ఇచ్చేది.. ప్రాణం పోసేది. తొమ్మిది నెలలు రక్తాన్నే పాలగా మార్చి బిడ్డకు జన్మనిచ్చే ఆ తల్లి ప్రేమను స్మరించుకుంటూ, నిరుపేద తలసేమియా చిన్నారుల పాలిట తాము కూడా అమ్మలమే అని నిరూపించారు. ఖమ్మం నగర వాకర్స్ అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లోని నడక సాధకుల కమిటీ ఆధ్వర్యంలో ఒక గొప్ప మానవీయ యజ్ఞం జరిగింది. కేవలం నడకతో ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా, మాతృమూర్తుల త్యాగానికి చిహ్నంగా, రక్తం కరువై కొట్టుమిట్టాడుతున్న నిరుపేద చిన్నారులకు తమ రక్తాన్ని అందించి ప్రాణదానం చేయాలన్న సంకల్పంతో 50 మంది సభ్యులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని పంపారు. ఈ సందర్భంగా రాకం శ్యామ్ బాబు తదితరులు మాట్లాడుతూ... "అమ్మ గర్భంలో ప్రాణం పోస్తుంది.. రక్తదాతలు మరోసారి ఆ ప్రాణాన్ని నిలబెడతారు" అని భావోద్వేగంగా అన్నారు. "ఒక యూనిట్ రక్తం.. ఒక చిన్నారి జీవితానికి కొత్త ఊపిరిని అందించిన వారవుతున్నారన్నారు. తలసేమియా చిన్నారులకు ప్రతి నెలా రక్తం అవసరం అవుతుందని, అలాంటి పిల్లల కోసం ముందుకు వచ్చి రక్తదానం చేయడం నిజమైన మానవసేవ అని పేర్కొన్నారు. రక్తదానం చేయడం ద్వారా అనేక మంది చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, యువత ఎక్కువగా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సంస్థ సభ్యులు రవి, డాక్టర్ నారాయణమూర్తి, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రాంబాబు పాల్గొని రక్తదాతలను అభినందించారు. అలాగే వాకర్స్ కమిటీ సభ్యులు రామనాథం, రాకం శ్యామ్‌బాబు, విజయ్, వెంకట్, మురళీ, నరసింహారావు, రామశేఖరం, గోవర్ధన్, జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబు లు సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. యూనిటీ ఇన్ డైవర్సిటీ సభ్యులు కత్తి నెహ్రూ, వివిఐ జయరాజ్, డాక్టర్ జాఫర్, గిరి, సైదారావు తదితరులు రక్తదాతలకు పండ్లు పంపిణీ చేసి అభినందనలు తెలిపారు.

## ఒక్క వర్షానికే జలమయం..

- సైడ్ డ్రైనేజీ నిర్మించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**పాల్వంచ టౌన్,మే 10,ప్రభాతవార్త:**

ఒక్కరోజు కురిసిన వర్షానికే గ్రామంలోని రహదారి పూర్తిగా నీటమునిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డు పక్కన సరైన సైడ్ డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు రహదారిపైనే నిల్వ ఉండి బురదమయంగా మారింది.గ్రామంలోని ప్రధాన వీధిలో నీరు నిలిచిపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు,వృద్ధులు,ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒక వర్షానికే పరిస్థితి ఇలా ఉంటే రానున్న వర్షాకాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం కావడం లేదు" అని స్థానికులు వాపోతున్నారు.వెంటనే పంచాయితీ సర్పంచ్,సంబంధిత అధికారులు స్పందించి సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# పమ్మి రవికి ఉద్యోగుల గౌరవ సన్మానం

**ఖమ్మం మే 10, ప్రభాతవార్త:**

జానపద బహుజన యుద్ధనౌక న్యాయవాది పమ్మి రవికి దళిత రత్న అవార్డు పొందిన సందర్భంగా మాదిగ ఉద్యోగులు గౌరవ సన్మానం చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలోని గొల్లగూడెం రోడ్డు సివిఆర్ ఫంక్షన్ హాల్ లో మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో అభినందన సత్కారం చేశారు. పమ్మి రవి చేసిన సామాజిక సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతో చైతన్య పరిచారని ఉద్యోగులు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళిత రత్న అవార్డు లో పమ్మి రవి లాంటి వారికి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సన్మాన సభలో గురుప్రసాద్, కోట రవికుమార్, మోదుగు యాలాద్రి, అయినాల సైదులు, మేళ్లచెరువు బాబు, మురళీ, మందుల రవి, తెల్లూరి యాదగిరి, ఏఎస్ఐ బాబు, హెచ్చు గోపయ్య, వివిధ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ మాదిగ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## మాలల ఆరాధ్యనాయకులు పివి రావు

**- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 10:** మణుగూరులో మాల మహానాడు మండల కార్యాలయంలో ఆదివారం మండల అధ్యక్షులు వేర్పుల నరేష్ అధ్యక్షతన పీవీ రావు 77 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దళితుల ఐక్యత కోసం హెద్యూల్డ్ కులాల వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు ను స్థాపించి అప్పటి ఫాసిస్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వ్యతిరేకంగా మహోద్యమాన్ని నిర్మించిన యోధుడు పి వి రావు అని అన్నారు.ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టులో కేసువేసి కొట్టి వేయించిన ధీరుడు పి వి రావు, తనకు గుండె శస్త్ర చికిత్స జరిగిన కొద్దిరోజులకే అప్పటి యు పి ఏ ప్రభుత్వం పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టే పరిస్థితి ఉందని డిల్లీ వెళ్లి డిల్లీ లోనే జాతికోసం ప్రాణాలు విడిచిన త్యాగమూర్తి తన జీవిత పర్యంతం అంబేద్కర్ మార్గాన్ని వీడక బావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచిన మాలల ఆరాధ్యనాయకులు పి వి రావు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా సుప్రీం కోర్టు సూచనలు పాటించకుండా , ఎలాంటి ఎంపరికల్ డేటా లేకుండా తప్పుడు లెక్కలతో మాలలను అణిచివేసే ప్రయత్నం చేస్తుందని, జనాభా లెక్కలో మాలలను తక్కువ చూపి వర్గీకరణను సమర్థించుకునే ప్రయత్నం చేసిందని అన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పప్పుల జాన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేర్పుల సురేష్, మండల ఉపాధ్యక్షులు బూర్గుల సంజీవరావు, సీనియర్ నాయకులు దాసరి ఏసురత్నం, బూర్గుల నర్సయ్య, ఎం శ్రీనివాస్, వేర్పుల శంకర్, బూర్గుల ఉప్పలయ్య, వి. రఘు తదితరులు పాల్గొన్నారు.




## పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే

పినపాక, ప్రభాతవార్త, మే 10:



తనకు చదువు నేర్పిన గురువు ఎర్రప్రగడ రామమూర్తి రచించిన పుస్తక ద్వయం ఆవిష్కరణలో స్థానిక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పాల్గొన్నారు. ఏడున్న బయ్యారం ఎక్స్ రోడ్లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఎర్ర ప్రగడ రామమూర్తి పరచించిన స్వగతాలకు స్వాగతాలు, నేనొక నిత్య విద్యార్థిని అను పుస్తక ద్వయం ఆవిష్కరణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విద్యాభ్యాసంలో విద్యాను నేర్పించిన గురువు రామమూర్తి స్వయంగా రచించిన పుస్తక ఆవిష్కరణకు తాను హాజరవ్వడం సర్వంగా ఉందని అన్నారు. సమాజ చైతన్యానికి పుస్తక పఠనం ఎంతో దోహదపడుతుందని అన్నారు.పుస్తక పఠనంతో విద్యార్థులకు మేధావుల ఆలోచన 8భవిష్యత్తు కార్యాచరణపై తెలుసుకోవడం సులువుగా ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో పలువురు కవులు రచయితలు స్థానిక ప్రజలు,బంధువులు సీనియర్ జర్నలిస్ట్ రమణ, స్థానిక జర్నలిస్టు మిత్రులు,ఎర్రప్రగడ రామ్మూర్తి శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

**- సీఎంఆర్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు పెట్టుకున్నా పలువురు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రజా ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ-3 పత్తి విత్తనాలు వేయకుండా గ్రామాన్ని కాపాడుకుందాం..

### ...ఎంఏవో శ్రావణ కుమారి

చింతపల్లి,మే10,ప్రభాతవార్త:



ప్రభుత్వం అనుమతి లేని బిటి-3 పత్తి విత్తనాలురైతులు సాగుచేయకూడదని,ఇవి విషపూరితమేకాకుండా భూసారాన్ని క్షీ ణింపజేస్తాయని,వాటిని వేయకుండా ఊరును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేస్తూ. ప్రభుత్వం అనుమతిలేని బీటీ-3 పత్తి విత్తనాల సాగు చేయవద్దని,ఈ విత్తనాలు నిషేధితమైనవని,కొంతమంది వ్యక్తులు బీటీ-3 విత్తనాలు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందని, కలుపు సమస్య ఉండదని రైతులను మభ్యపెట్టి,దొంగచాటుగా అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.రైతులు ఇలాంటి మోసపూరిత ప్రచారాన్ని నమ్మవద్దని బీటి 3 పత్తి విత్తనాలు అమ్మినవారు కొనుగోలు చేసిన రైతులుకూడా శిక్షకు అర్హులు అవుతారని అన్నారు.ప్రభుత్వ అనుమతిలేని విత్తనాలు వాడటంవల్ల పంటలో నష్టాలు కలగవచ్చని అన్నారు.అవసరానికి మించి రసాయనాల వినియోగంవల్ల రైతులు,వ్యవసాయ కూలీల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావంపడే అవకాశం ఉందని,పత్తి తీయడం,మందులు పిచికారీ చేసే సమయంలో చర్మదురద,అలర్జీలు,కాన్సర్ వంటి సమస్యలు రావచ్చన్నారు. కొంతమంది బీటీ-3 పత్తి విత్తనాలతో పాటు గ్లైఫోసెట్ వంటి కలుపు నివారణ మందులను అధికంగా సిఫార్సులకు విరుద్ధంగా వాడాలని ప్రోత్సహించే అవకాశం ఉందని,ఇలాంటి మందులను విచక్షణారహితంగా వాడటంవల్ల పంటకు నష్టం కలగే అవకాశం ఉందన్నారు.వ్యవసాయశాఖ సూచనలు లేకుండా ఎలాంటి కలుపు మందులు వాడకూడదని స్పష్టం చేశారు.రైతులు లూజ్‌గా అమ్మే పత్తి విత్తనాలు కొనుగోలు చేయవద్దని,నకిలీ విత్తనాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన విత్తన డీలర్లవద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల విత్తనాలనే ఉపయోగించాలని,విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు బిల్ తప్పనిసరిగా తీసుకోవాలని,ఆ బిల్లును పంటకాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాని తెలిపారు.ఎవరైనా నిషేధిత విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిసిన వెంటనే వ్యవసాయశాఖ అధికారులకుగాని,పోలీస్‌శాఖకుగాని సమాచారం ఇవ్వాలని కోరారు.మార్కెట్‌లో ఇప్పటికే ప్రభుత్వం అనుమతించిన అనేక రకాల పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కాబట్టి రైతులు తెలియని వ్యక్తుల మాటలు నమ్మి నష్టపోవద్దని సూచించారు.గ్రామంలోని ప్రతి రైతు సామూహిక బాధ్యతతో వ్యవహరించి,నిషేధిత బీటీ-3 విత్తనాలను ప్రోత్సహించకుండా గ్రామాన్ని కాపాడుకోవాలని శ్రావణ కుమారి కోరారు.

## బాధిత కుటుంబానికి ఆటో యూనియన్ సభ్యుల సహాయం

ఖానాపురం, మే 10, ప్రభాతవార్త

న్యూ గణేష్ ఆటో యూనియన్ సభ్యుడు పార్ష సతీష్ అమ్మ దశ దిన కర్మకు యూనియన్ సభ్యులు కలిసి పరామర్శించారు. అనంతరం యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ పరామర్శలో యూనియన్ అధ్యక్షులు రంగు కుమార్, ఉపాధ్యక్షులు మడత బిక్షపతి, కార్యదర్శి కందిగ రాంబాబు, కమిటీ సభ్యులు అజీజ్ పాషా, మాజీ అధ్యక్షుడు మాయల ఏకాంబరం, వాయిస్ వెంకటేష్, ఇబ్రహీం, ఏకాంబరం, ప్రభాకర్, అనిల్, తోటి సభ్యులు పాల్గొన్నారు.

## మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలి

మర్రిగూడ,మే10,ప్రభాతవార్త:

మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ బిచ్చు నాయక్,మారగొని సుధీర్ కుమార్ వట్టిపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ రామావత్ ధర్మనాయక్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ప్రజా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు,వివిధ రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం మర్రిగూడ మండలం నల్గొండ జిల్లాలో ఉన్నప్పటికీ జిల్లా కేంద్రానికి ప్రజలు వెళ్లాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాలు,ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఇతర పరిపాలనా అవసరాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నల్గొండ జిల్లా కేంద్రం మర్రిగూడ ప్రజలకు చాలా దూరంగా ఉండటం వల్ల సమయం,డబ్బు రెండూ వృథా అవుతున్నాయని పేర్కొన్నారు.అయితే రంగారెడ్డి జిల్లా మాత్రం మర్రిగూడ మండలానికి భౌగోళికంగా చాలా దగ్గరగా ఉందని,ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉంటుందని నాయకులు తెలిపారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం సహా అనేక ప్రభుత్వ కార్యాలయాలు మర్రిగూడ ప్రజలకు సులభంగా చేరుకునే దూరంలో ఉంటాయని అన్నారు.దీంతో ప్రజలకు పరిపాలనా సేవలు త్వరగా అందే అవకాశం ఉంటుందని, ప్రభుత్వ పనులు వేగంగా పూర్తవుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.మర్రిగూడ మండలం కూడా రంగారెడ్డి జిల్లాలో కలిస్తే రైతులు,భూమి యజమానులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని నాయకులు తెలిపారు.ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని తెలిపారు.మర్రిగూడ మండల ప్రజల భవిష్యత్ అభివృద్ధి దృష్ట్యా రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయడం అత్యవసరమని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.అలాగే మర్రిగూడ



మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసే అంశంపై త్వరలోనే ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,సామాజిక సంఘాల ప్రతినిధులు, మేధావులు,యువ నాయకులతో కలిసి ఒక భారీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు.ఈ సమావేశంలో మర్రిగూడ మండల భవిష్యత్ అభివృద్ధి,ప్రజల సమస్యలు,ప్రభుత్వంపై తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు "మర్రిగూడను రంగారెడ్డిలో కలపాలి", "మా మండలానికి అభివృద్ధి కావాలి", "యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి" అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను బలంగా వినిపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## 17వ వార్డులో డ్రైనేజీ పనులు ప్రారంభించిన కౌన్సిలర్

నర్సంపేట, మే 10, ప్రభాతవార్త

పట్టణంలోని 17వ వార్డు పరిధిలో గల ఎన్‌టిఆర్ నగర్‌లో ఆదివారం వార్డు కౌన్సిలర్ సలావుద్దీన్‌అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో డ్రైనేజి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్‌లో అన్ని సౌకర్యాల కల్పన దిశగా తాము పనిచేస్తున్నామని, త్వరలోనే పేరుకుపోయిన సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మిర్జా మసూద్ అలీ బేగ్, కాంగ్రెస్ నాయకులు గుడికందుల సంతోష్, మాజీ ఎంపీటీసీ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయింది

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తాం**

**- ప్రజాపంథా ఆలిండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్**

**- నేటి నుండి అఖిలభారత ఐక్య రైతు సంఘం కేంద్ర ప్రథమ మహాసభలు**



**ఇల్లెందు అర్బన్, మే 10, ప్రభాతవార్త:** ఈనాడు దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమల్లో కూరుకుని పోయిందనీ సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ విమర్శించారు. ఆదివారం ఎల్లన్న భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూరైతులు విత్తనం నాటినప్పటినుండి పంట కోత చేతికి వచ్చేవరకు ఆవేదన భరితమైన సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. తీరామార్కెట్, కుతీసుకొని వెళ్ళిన కొనుగోళ్ల సమస్యను ఎదుర్కొంటున్నారనీ, పంట రుణాలు అవసరమైనంత లభించకపోవడం వలన ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల పాలవుతున్నారన్నారు. అధిక వడ్డీలను తీర్చలేక అప్పుల పాలవుతున్నారనీరుణ వేదనతో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారనీ.ఏ పంట చేతికి వచ్చినప్పుడు మార్కెట్లో అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అనేది తలపిస్తూనే ఉంటుందన్నారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరలు (ఎం ఎస్ పి) నిర్ణయించి వదిలేస్తున్నదనీ అవి కూడా సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన చేయడం లేదన్నారు.ఏప కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించడానికి నిరాకరిస్తూ వస్తున్నదనీ రైతులు పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక నష్టపోయి వ్యవసాయాన్ని వీడే పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. వ్యవసాయ నుండి బయటపడిన రైతులు కూలీలుగా మారుతున్నారనీ వలస వెళ్లి భవన నిర్మాణ వలసకూలీలుగాతయారవుతున్న. కొంతమంది రైతులు ఆత్మాభిమానాన్ని చంపుకోలేక ఆత్మహత్యలకుపాల్పడుతున్నారన్నారు.రైతన్నఆత మ్రహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే నని వ్యవసాయ సంక్షోభం ఆహార భద్రతకు దేశ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు లాంటిదన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఈ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో అనేక దేశాలపైనదురహంకారపూరిత వైఖరిని తీసుకున్నాడనీ ట్రంప్,కుప్రియమైనస్నేహితుడు నరేంద్ర మోడీ. అయినా మన దేశంపై,వ్యవసాయ రంగంపై ఎలాంటి సుంకాల తగ్గింపు జరగటం లేదన్నారు ఏకపక్షంగాసుంకాలువిధిస్తూనే పోతున్నాడనీ మితిమీరిన సుంకాల వలన భారత వ్యవసాయ ఎగుమతులు తగ్గిపోతాయన్నారు. జీరో సుంకంతో భారతదేశంలోకి ఆ దేశ ఎగుమతులను ఈ దేశంలోకి దిగుమతి చేసుకోవడం వలన స్థానిక వ్యవసాయ ఉత్పత్తులు తీవ్రంగాదెబ్బతింటున్నాయినీ. ఇప్పటికే పత్తిపై దిగుమతి సుంకాన్ని తగ్గించడం వలన 2025 ఖరీఫ్ లో రైతులు సరైనధరలులేకవిలవిల లాడుతున్నారనిఅమెరికా ఇజ్రాయిల్ దేశాలు మధ్య ఆశయాలు సృష్టించిన యుద్ధం వలన కేవలం ఇలానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆయిల్,సంక్షోభంనెలకొన్నదన్నారు. ఈ సంక్షోభం అన్ని రంగాలతో పాటు వ్యవసాయ రంగాన్ని కూడా కుదేలుచేయనున్నదనీ రష్యా,ఉక్రెయిన్ యుద్ధం కూడా వ్యవసాయ సంక్షోభానికి కారణం అవుతున్నది. వచ్చే ఖరీఫ్ సీజన్ మరింత దుబ్బరంగా మారునున్నది. ఇలాంటి పరిస్థితుల్లో పాలకులు ఏమీ పట్టనట్లుగావ్యవహరిస్తున్నారనీ రైతాంగం పోరాటాల ద్వారా వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సి న అవసరం ఉంటుందన్నారు.ఏఐయుకేఎస్ నాయకత్వం అనేక పోరాటాలకు ఇప్పటికే నాయకత్వం వహించి ఉన్నదనీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) తో కూడా కలిసి పని చేసిందన్నారు. విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు,పంటరుణ ాలుసకాలంలోఅందించాలని ప్రతి సంవత్సరం వ్యవసాయ ఆరంభంలోనే ఆందోళనలు అనేక దఫాలుగా చేసిందనీ. సాగునీటి సౌకర్యం కొరకు అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉన్నదన్నారు అడవిలో పోడు కొట్టుకొని సాగు చేసుకుంటున్నా గిరిజనులకు సంఘం అండగా ఉంటుంది. అయినా అడవి అధికారులు బట్టలు లేవని నెపంతో గిరిజన రైతాంగం పై జులుం చలాయిస్తున్నారనీపంటలకొనుగోలుసమయంలో ప్రభుత్వాలు నిరక్ష ్యల్ల చేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నప్పుడు సంఘం రైతాంగానికి అండగా నిలిచి పోరాడుతూనే ఉన్నదనీ గుర్తుచేశారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోయినప్పుడు నష్టపరిహారం కోసం ఆందోళనలు చేస్తున్నది. ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వాలు అతి తక్కువ నష్టపరిహారంతో సరి పెడితే నిర్వాసితుల తరుపున పోరాటాలు నిర్వహిస్తున్నది. సీతారామ ప్రాజెక్ట్ నీరు ఇల్లెందుతో సహా జిల్లాకు సంపూర్ణంగా అందించుటకు చర్యలు తీసుకోవాలని పోరాడుతున్నదనీకేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 500 సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చాక ఏర్పడి పోరాడుతున్నాయన్నారు. ఇందులో కూడా భాగస్వామి సంఘంగా ఉన్నదనీ,ఎస్ కే యం పోరాటం వలన కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చినది. దేశంలోని బడా కార్పొరేట్లకు కంపెనీలకు భూములను అప్పగించుటకు పాలకులు కోరుకుంటున్నారు. దీనివలన చిన్నా సన్నకారు రైతులు నష్టపోతున్నారనీ. ఈ విధానాలను మూడు చట్టాలు ఉపసంహరణ చేసినప్పటికీ మరో రూపంలో ప్రభుత్వాలు ముందుకు తెస్తున్నాయి. ఎస్ కే యం తోకలిసిఏఐయుకేఎస్ ఈ విధానాలను తిప్పుకొట్టుటకు పూనుకున్నదనీ. అలాంటి రైతు సంఘం మహాసభలు మే 11,12,13 తారీకుల్లో ఇల్లెందు పట్టణంలోజరుగునున్నాయనీ ఈ సభలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ముఖ్యంగా బెంగాల్,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా, అస్సాం ,త్రిపుర,ఢిల్లీ, హర్యానా, పంజాబ్,రాష్ట్రాల నుండ ి ప్రతినిధులు హాజరవుతారన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కూడా స్వాహర్ధ ప్రతినిధులుగా పాల్గొంటారు. దేశంలోని వివిధ రైతు సంఘాలకునాయకత్వం వహిస్తున్న ముఖ్యనాయకులు కూడా సభల్లో పాల్గొంటారనీ ఈ సభలకు ముఖ్యఅతిథులుగా రైతు సంఘం అ ఖిల భారత నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు హాజరవుతారు.కెచ్చల రంగయ్య,విమల్ త్రివేది, కృష్ణ గోగై, ఏఐయుకేఎస్ అఖిలభారత కన్వీనర్లు నాయకత్వం వహిస్తారనీఈ సభలోముఖ్యఅతిథులుగా రైతు పక్షపాతి వడ్డే శోభన్ రావు పాల్గొని తమసందేశాన్ని ఇస్తారన్నారు.ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య నిర్వహణ ఏర్పాట్లు చూస్తున్న ఆహ్వాన సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి ప్రసాద్ చంద్ర అరుణ, నాయిని రాజు అమర్లపూడి రాము బుర్ర వెంకన్నపాల్గొంటారన్నారుఈ సభల విజయవంతం చేసేందుకు ప్రజలు ప్రజాస్వామికవాదులుపాల్గొనవలసిందిగా కోరారు.

# సీఎం సహాయ నిధి పేదలకు భరోసా

**కోదాడ మే 10 ప్రభాత వార్త:** నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులు ఎంతో భరోసాను కల్పిస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం అనంతగిరి మండలానికి చెందిన 40మంది బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకునే పేద వారికి సైతం తిరిగి డబ్బులు అందించి వారికి చేయూతనివ్వలనే ఉద్దేశం తో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మునుకు శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## షేక్ ఖలీల్‌కు ఘన సన్మానం

**చందూరు రూరల్,మే10,ప్రభావార్త:**



చందూర్ మున్సిపల్‌లో నూతనంగా ఎన్నికైన షేక్ ఖలీల్‌ను ఆదివారం చందూరు మండలం ఇడి కూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు మహమ్మద్ గని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎండి రహమతుల్లా,సయ్యద్ మెయిన్ ఖాద్రి,యూత్ కాంగ్రెస్ నాయకులు జహంగీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం :కూసుకుంట్ల

**మర్రిగూడ,మే10,ప్రభాతవార్త:**



ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మర్రిగూడ మండలంలోని ఖుదా బక్షిపల్లి,శివన్నగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని,కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని నెలలోజులు గడిచిన కొనుగోలు జరగడంలేదని,అకాల వర్షాలు వస్తే ధాన్యం తడిచి నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకొచ్చి కుప్పలుగా పోసి ఎండలో పడిగా పులుకాస్తూ ఉన్నారని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.అకాల వర్షం వస్తే తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం బాధ్యత వహించి కొనుగోలు చేయాలన్నారు.వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే చెందిందని అన్నారు.ప్రభుత్వం మిల్లర్లు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు.రైతుల బాధలు మంత్రులు,ఎమ్మెల్యేకు పట్టడంలేదని అన్నారు.ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచకపోతే నియోజకవర్గం స్థాయిలో మహాధర్నాకు సిద్ధమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ

కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ,సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్,మాజీ సర్పంచులు ఐలి లక్ష్మీ మ్రనరసింహ,దేశిడి సురేందర్ రెడ్డి,ఎడ్ల శ్రీరాములు,మాజీ ఎంపీటీసీలు ఊరి పక్క సరితా నరేష్,మారగోని వెంకటయ్య యాదవ్,ఉప సర్పంచ్ జంగిలి శాంతమ్మ మల్లయ్య,నాయకులు చెరుకు శ్రీరామ గౌడ్,రంగినేని యాదగిరిరావు,ఆకారపు శ్రీను, సంక బుడ్డి నరసింహ,మాధగోని రాజు,శిశుపాల్ రెడ్డి,లోడే యాదయ్య,దీప శ్రీనివాసరెడ్డి,బండి యాదయ్య,వనమాల మహేష్,లపంగి బిక్షం,ఆంగోత్ హరిప్రసాద్ నాయక్,నున్నగోపుల గిరి,లెంకలపల్లి పాపాచారి,మాధగోని హరికృష్ణ,నల్ల శేఖర్, కొండాపురం నరేష్,మల్లం అంజయ్య,బోయపల్లి శ్రీకాంత్,మాద సత్తయ్య,చిలువేరు చిన్న రాములు పాల్గొన్నారు.

## కొరపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పింగిలి రమేష్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*



జమ్మికుంట మండలంలోని కోరపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పింగిలి రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కోరపల్లికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయగా ఎన్నికల్లో అధ్యక్షునిగా పింగిలి రమేష్, ఉపాధ్యక్షునిగా టంగుటూరి రామ్మోహన్, సెక్రెటరీగా మద్దెర్ల రమేష్, డైరెక్టర్లుగా కొండవేనా పోషాలు, టంగుటూరి సంజీవ్, పింగిలి సంపత్, టంగుటూరి ఉమేష్, తీగల మల్లేష్, టంగుటూరి శ్రీనివాస్ లను సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగ్గింది. ఈ ఎన్నికల్లో ఎలక్షన్ అధికారిగా జిల్లా అసిస్టెంట్ రిజిస్టార్ అరుణ జ్యోతి వ్యవహరించారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్సై సతీష్ కు సన్మానం...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట పట్టణ ఎస్సైగా విధులు నిర్వహించి జమ్మికుంట




ప్రజలందరికీ స్నేహపూర్వకంగా మెదిలి మంచి సేవలందించి ప్రజల మండలాలు పొంది పట్టణ యువతకి స్ఫూర్తిదాయకంగా నిలిచి బదిలీపై వెళుతున్న ఎస్సై సతీష్ ను జమ్మికుంట యువత శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జమ్మికుంట నుండి సిద్దిపేట కమీషనరేట్ పరిధిలోని మిరుదొడ్డి ఎస్ హెచ్ ఓ గా వెళ్తున్న ఎస్సై సతీష్ ఇదే స్ఫూర్తితో అక్కడి ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట యువత పాతకాల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డీ, రాజకుమార్, అంబాల అరుణ్, నాగరాజు ,వెంకటేష్, ప్రకాష్ రాజ్, సంతోష్, అభినయ్ పాల్గొన్నారు.

## మోడీ సభకు తరలి వెళ్లిన నేతలు.

*వీణవంక, ప్రభాత వార్త:*

హైదరాబాద్ మహానగరంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం కోట్లాది రూపాలయతో శంకుస్థాపనలు చేసేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన బి జె పి బహిరంగ సభ కు వీణవంక మండల కేంద్రంతో పాటు మండలము లో నీ చల్లూరు, ఎలబాక, గంగారం, దేశాయి పల్లి ,మల్లారెడ్డి పల్లి, కొండపాక, బేతిగల్, ఇప్పల పల్లి గ్రామాల నుండి నేతలు, కార్యకర్తలు బస్ లలో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సభకు బీజేపీ నేతలు పెద్ది మళ్ళా రెడ్డి, ఎ నగంటి శ్రీనివాస్, రామిడి ఆదిరెడ్డి సర్పంచులు దాట్ల వీరస్వామి, నల్లగొని రాజారాం, సంధ్య సందీప్, యార్ల శ్రీనివాస్, రజిత శ్రీనివాస్, సారమ్మ సారయ్య లతో పాటు తదితరులు తరలివెళ్లారు.



## పదో తరగతి పాసైన విద్యార్థులకు సన్మానం

*తల్లాడ, మే 10, ప్రభాతవార్త*

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి కొడవటిమెట్ట



గ్రామంలో పదో తరగతి పాసైన విద్యార్థులను సర్పంచ్ మోదుగు తిరుమల రావు, ఉప సర్పంచ్ పైడిపల్లి జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో సన్మానాలు చేశారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివి గ్రామ ప్రతిష్ట పెంచేలా చేయాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని ఫలితాల సాధింపు కోసం కృషిచేయాలని అలాంటి వారికి గ్రామపంచాయతీ పాలకవర్గం కూడా సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి రవి, కాంపల్లి అంజలి, కమ్మగంటి ముత్తమ్మ, కాంపెల్లి వెంకటేశ్వర్లు, మోదుగు శ్రీను, కాంపల్లి గోపాలరావు, తాళ్ళూరు గోపాలరావు, తేలూరి వేలాద్రి, మోదుగు చలపతి, కాంపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపురంలో ముస్తాబైన అభయాంజనేయ స్వామి దేవాలయం

**హనుమాన్ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**జయంతి వేడుకలను విజయవంతం చేయండి**

**హనుమాన్ భక్త మండలి పిలుపు**

*కామేపల్లి, మే 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ





స్వామి దేవాలయం ముస్తాబు అయింది. ఈ నెల 12న నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి వేడుకల్లో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిహనుమాన్ భక్త మండలి, ఆలయ కమిటీ ఆ ది ఎ ా ం ం కోరారు. వేడుకలను పుర స్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు, హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్య క్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందన్నారు.




## పి ఎం శ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంప్

*దమ్మపేట రూరల్ మే 10 ప్రభాతవార్త :*

పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మపేటలో 15 రోజులపాటు సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు



ఉషారాణి తెలిపారు. ఈనెల 11వ తేదీన ప్రారంభించి 20వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సమ్మర్ క్యాంప్ జరుగుతుందన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థుల సృజనాత్మకత, ప్రతిభభివృద్ధి వెలికి తీయడం జరుగుతుందన్నారు. 15 రోజుల క్యాంపులో ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులు ఏ పాఠశాల వారైనా పాల్గొనవచ్చు. కార్యక్రమంలో యోగ, సంగీతం, నృత్యం, చెస్, ఇండోర్ గేమ్స్, కథలు చెప్పడం వంటివి నిర్వహించడం నిర్వహించనున్నారు. 15 రోజులు పాటు విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరుగుతుందని ఉషారాణి తెలిపారు.

## లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

*దమ్మపేట, మే 10 ప్రభాతవార్త:*

కార్మిక చట్టాలను అమలు చేయకుండా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించి నూతన లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని వెంటనే లేబర్ కోడ్ లును రద్దు చేయాలని లేబర్ కోడ్




ల రూల్స్ గెజిట్ ప్రతులను ఆదివారం స్థానిక సెంటర్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు కార్మిక లేబర్ కోడ్ లు దేశ కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు విలువడిన వెంటనే ఈ నిబంధనలను నోటిఫై చేసిందని లేబర్ కోడ్ లు రద్దయ్యేంతవరకు అలుపెరగని ఉద్యమాలు నిర్వహించ వలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, కోటేశ్వరరావు, ధర్మ, కార్తీక్, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయి ఆశీర్వాదాలు

*తల్లాడ, మే 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బాలపేట గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వివాహాలు చేసుకున్న నూతన వధూవరులను, గృహప్రవేశాలు చేస్తున్న వారిని ఆశీర్వదించారు. బాలపేటలో ఆమె నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరించి, వస్త్రాలు సమర్పించారు. గృహ ప్రవేశాల్లో పాల్గొని, వారితో ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, గోవిందు శ్రీను, మారెళ్ళ మల్లిఖార్జున్, తాళ్ళ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.






# నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తయ్యేనా?

### నిధులు కొరతతో అసంపూర్తి పూర్తి పనులు

కారేపల్లి మే 10 ప్రభాతవార్త

సింగరేణి మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీల నిర్మాణాలు చేపట్టి నెలలు దాటుతున్న ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో నేడు నిర్మాణాలలో పిచ్చి మొక్కలు మొలచి నిరుపయోగంగా మారాయి. నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తవుతాయా అనే సందేహం వస్తుంది. సంబంధిత కాంట్రాక్టర్లు మాత్రం మాకు నిధులు విడుదల చేస్తే వాటిని పూర్తి చేస్తామని పలువురు తెలుపుతున్నారు.గ్రామ పాలనలో కీలకమైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామపంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగించవద్దని ఆయా పంచాయతీలలో పాఠశాలలో ఇతర శాఖల కార్యాలయాలు ఖాళీగా ఉంటే వాటిలో మార్చాలని ఆదేశించారు. ప్రస్తుతం కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు పాఠశాలలో నిర్వహిస్తున్నారు.సింగరేణి మండలంలో 41గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో 23 పంచాయితీలకు శాశ్వత కార్యాలయాలు ఉన్నాయి. పారంభ మైన పంచాయితీలు కార్యాలయాలు నిర్మాణంలో ఉన్న కూడా ఇప్పటివరకు నిధులు విడుదల కాకపోవడం తో సంబంధిత కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు నత్త నడిపిన కొనసాగుతున్నాయి.గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి గతంలో బీఆర్ఎస్ సర్కారు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. ఆయా గ్రామాల్లో పనులను ప్రారంభించారు. మండలంలో 2022 23 సంవత్సరంలో 16 గ్రామపంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయి. వాటిలోబజ్జ తండా పాత కమలాపురం గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయాలు పూర్తయి ప్రస్తుతం పనిచేస్తున్నాయి. ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల కాలేదు. అయితే గుట్ట కింద గుంపు గాదెపాడు మోట్లగూడెం కార్యాలయాలు ఫినిషింగ్ స్టేజ్ లో ఉండగా చిన్నమడెం పల్లి గుంపల్లిగూడెం రావోజీ తండా ఎర్రబోడు రూప్ లెయిడ్ పూర్తయ్యాయి. కాగా మంగలి తండా గేట్ రేలకాయలపల్లి రూప్ లెవెల్ పూర్తయ్యాయి. అసంపూర్తి నిర్మాణాలలో ఒకటైన మంగళ్ తండా గ్రామపంచాయతీ అన్న నిర్మాణ కార్యాలయం గదులలో చెట్లు మొలిచి అధ్వానంగా మారింది. నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద పశువులను కట్టివేస్తున్నారు. పంచాయతీల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో అధికారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయమై సింగరేణి మండలం లో బుధవారం ఐటీడీఏ పీవో పర్యటించగా అసంపూర్తి కార్యాలయాల విషయమై ప్రస్తావించగా స్థానిక సంస్థలకు సంబంధించి రెండు సంవత్సరాలుగా పాలకవర్గాలు లేకపోవడం వల్ల నిధులు విడుదల కావడంలో జాప్యమైందన్నారు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యాయని మార్చి నెల ఆఖరి వరకు నిధులు విడుదల అవుతాయని తెలిపారు.కొత్త భవనాల నిర్మాణం పూర్తయితే గ్రామ స్థాయి పరిపాలన, డిజిటల్ సేవలు మెరుగుపడే అవకాశం ఉంది.



# నేడు చలో ఇల్లెందును జయప్రదం చేయండి..

### దేశవ్యాప్తంగా శక్తివంతమైన ఐక్య ఉద్యమాన్ని నిర్మిద్దాం

### భారత్అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకించండి

### అఖిలభారత ఐక్య రైతు సంఘం

### ఆల్ ఇండియా ప్రథమ మహాసభ విజయవంతం చేద్దాం.

### ఆశ అప్పారావు

కొణిజర్ల మే 10(ప్రభాత వార్త :

భారతదేశంలో కోట్ల మంది అన్నదాతలు, రైతు కూలీలు, శ్రమజీవుల రెక్కల కష్టంపై.. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న అతి సంపన్న అనుకూల విధానాలు ..బతుకు జీవులను తీవ్ర సంక్షోభంలో నెట్టడంతో, దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పాశం అప్పారావు అన్నారు. ఆదివారం నాడు మండల పరిధిలో పెద్దగోపతి, పెద్దమునగాల,కొణిజర్ల పల్లిపాడు, సింగరాయపాలెం తీగల బంజర,గుబ్బగుర్తి రామనరసయ్య నగర్, గద్దలగూడెం,అంజనాపురం, గ్రామాలలో కరపత్రాలు విస్తృతంగా పంచుతూ ప్రచారం చేశారు. నేటి నుండి , 12, 13 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో జరిగే అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని . ఆయన పిలుపునిచ్చారు.మూడు కార్పొరేట్ అనుకూల సాగు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక పోరాటంలో సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ఒక శక్తివంతమైన వేదికగా ఉద్భవించిందని,వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల కోసం సమగ్ర చట్టాలను చేయాలని రైతులను, మధ్యతరగతి రైతులు అందుకోవాలని. నవరించిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని. పాత చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు మేడికొండలరావు కోయడ లక్ష్మీ నారాయణ,తడకమళ్ళ వెంకన్న, గుగులోత్ శివ,గండికోట బాబు, గోగుల వెంకన్న,ఆలకుంట వెంకన్న,సోములు కృష్ణ,లక్ష్మణ్, శంకర్,ఉపేందర్,కొండలు, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ గంజాయి సేవించడం వల్ల కలిగే నష్టాల పై వినూత్నంగా ప్రచారం

##### సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జడ్పీహెచ్ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన

##### ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ప్రచారం చేపట్టారు

వైరా టౌన్ మే 10 (ప్రభాత వార్త)

వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాలలో నేటి యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రతపై అవగాహన ప్రచార కార్యక్రమం చేపట్టారు. గంజాయ్ డ్రగ్స్ కు వ్యతిరేకంగా మత్తు బారినబడి జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్న యువతకు ప్రజలకు సందేశాలతో అవగాహన కల్పిస్తూ. మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్నారు. జాతరలు, ఉత్సవాలువారాంత సంతలో పట్టణ ప్రాంతాలు రద్దీగా ఉన్న ప్రాంతాలలో సెలవు రోజులలో ఖాళీ సమయంలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జన చైతన్యం చేస్తూ యువతకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల శారీరక మానసిక ఆరోగ్య ఆర్థిక సమస్యలు ప్రమాదాలు అగాయిత్యాలు ఎన్నో జరుగుతున్నాయని. అందుకనే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ప్రణాళిక బద్ధంగా కష్టపడి లక్ష్యాన్ని సాధించాలని తల్లిదండ్రులకు గురువులకు ఈ సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ధూమపానం మద్యపానం ఆరోగ్యానికి హానికరం నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంచుతూ ప్లెక్సీ తో రాష్ట్ర మొత్తం గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు



నిర్వహించడం జరిగిందని. రోడ్డు భద్రతా నియమాలు పాటించి క్షేమంగా గమ్యాలను చేరుకోవాలని కోరారు. ప్రచార కార్యక్రమాలు వైరా ఎస్సై పి రామారావు స్థానికులు పాల్గొన్నారు.

# నేటి నుండి కామేపల్లి మండలంలో విద్యా వారోత్సవాలు

### అన్ని ఏర్పాట్లు పూర్తి ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయండి ఎంఈఓ జి.వెంకట్ పిలుపు

కామేపల్లి, మే 10 (ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా కామేపల్లి మండలంలో సో మవారం నుండి 17వ,తేదీ వరకు విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ ఆదివారం తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 11న పాఠశాల భవనాలు,అదనపు తరగతి గదులు, ల్యాబ్ లు, టాయిలెట్ల ప్రారంభో త్సవాలు, పీఎం శ్రీ, కేజీబీవీలో యోగా క్రీడలు, వ్యక్తిత్వ వికాసం, 12న ఎస్ఎస్సి సప్త మెంటరీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు,13న సర్పంచులు, ప్రజా ప్రతినిధుల తో విద్యాభివృద్ధిపై వర్క్ షాపు,14న జయ శంకర్ బడిబాట, పిటిఎం కార్యక్రమాలు,15న పుస్తక ప్రదర్శన, 16న కోలాటం,నృ త్య ప్రదర్శనలు,17న విద్యా




విజయోత్స వం,ఎస్ ఎస్ సి, ఇంటర్ టాపర్స్ కు సన్మానం నిర్వహించడం జరుగుతుం దన్నారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులు వెంటనే మూసివేసి తొలగించాలని కోరారు.అన్ని పాఠశాలలను శుభ్రంగా పండుగ వాతావరణంలో అలంకరి ంచాలని కోరా రు.ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉ పాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా వారోత్సవాలను విజ యవంతం చేయాలని ఆయన కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.

# బాబోయ్ ఎండలు అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రజలు

కారేపల్లి, మే 10 ప్రభాతవార్త

సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలలో గతవారం రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరగడంతో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు ఉదయం నుండే భానుడి ప్రతాపం చూపడంతో వృద్ధులు, పిల్లలు వేసవి తీవ్రత, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు వగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలపైన నమోదు కావటంతో కారేపల్లిలో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా ఉన్నాయి.. ఇతర గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే ప్రజలు శీతలపానియాల వద్ద గుమిగూడుతున్నారు. ఎండలు మండే కొద్ది విద్యుత్ వినియోగం అధిక కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ఫ్యాన్లు, కూలర్లు, ఏసిల వినియోగం మరింత పెరగడంతో ఎండ వేడిమికి ట్రాన్స్ ఫార్మర్లు పేలుతున్నాయి తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ఉక్కపోతతోనానా ఇబ్బందులు పడుతున్నారు. వేసవి తాపానికి తట్టుకునే క్రమంలో ప్రజలకు మండల వైద్యాధికారులు పలు సూచనలు చేస్తూ రోజు తాగే నీటికన్నా అదనంగా రెండు లీటర్ల నీరు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవడం తోపాటు చిన్నారులు 65 ఏళ్ల పై బడినవృద్ధులు ఆరోగ్యవిషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు ఉదయం 11 నుండి. సాయంత్రం 4 గంటల వరకు బయట ప్రయాణాలు చేయవద్దని మనిషి శరీరం 37 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు భరిస్తుందని అపై అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలుపుతున్నారు






## వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఎమ్మెల్యేకు వినతి

**సత్తుపల్లి మే 10, ప్రభాతవార్త:**

గత 25 సంవత్సరాలుగా సెర్ప్ లో వివో ఎ లు గా స్వయం సహాయక సంఘాలకు జీవనోపాదులు మహిళల అభివృద్ధికి బ్యాంకు లింకేజీ స్త్రీ నిధి స్వయం ఉపాధి తదితర రంగాలలో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఉన్నారని, 25 సంవత్సరాలుగా ఎలాంటి లాభార్జన లేకుండా ఐదు వేల రూపాయలకు మాత్రమే వేతనాన్ని తీసుకుంటూ వెట్టిచాకిరికి గురవుతున్నామని మాకు నెలకు 20,000 వేతనం అందించాలని మరియు గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 10,000 ఇస్తానని హామీ ఇచ్చిందని హామీని అమలుపరచాలని కోరుతూ శనివారం సత్తుపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మట్టా రాగమయికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. నెలకు 20,000 వేతనం సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని తదితర డిమాండ్లను



అమలు పరచాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించారు. సమస్యలను పరిష్కరించని చో ఈనెల 18 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లి స్వయం సహాయక సంఘ సభ్యులకు సేవలను నిలిపివేస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం నుంచి వివో ఎల సంఘ నాయకులు వేము నాగమణి ,నీలవేణి, వెంకట్ రావమ్మ, జ్యోతి, మాధవి, శాంతి ప్రియ, తోపాటు తల్లాడ ,కల్లూరు, పెనుబల్లి ,సత్తుపల్లి, వేంసూరు, మండలాల సంఘ నాయకురాళ్లు మణి, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పండ్లు పాలు పంపిణీ..

**- సింగరేణి ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు..**

**సత్తుపల్లి మే 10 ప్రభాతవార్త:**

వేంసూర్ సర్పంచ్ ఫకృద్దిన్ జన్మదినవేడుకలుసందర్భంగా సింగరేణి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. జన్మదిన కేకు కట్ చేసి సర్పంచ్ ఫక్రుద్దీన్ కు శుభాకాంక్షలు తెలియజేసి,ఈ సందర్భంగా మిఠాయిలు పండ్లు పలువురికి పంపిణీ చేశారు. యువ నాయకుడిగా గ్రామ అభివృద్ధికి ఫకృద్దిన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పార్టీ నాయకులు,మట్టా చెన్న



రావు, చిరంజీవి, పొట్టికిరణ్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో అన్నదాతలు కుదేలు

**పండిన పంట వర్షార్పణం..లబోదిబో మంటున్న అన్నదాతలు**

**-ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నదాతల వేడుకలు**

**నల్లబెల్లి, మే 10, ప్రభాతవార్త**

ఆరుకాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు అన్ని కష్టాలే అనే నానుడికి నిదర్శనం శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం గాలి దుమారం రుజువు చేసింది. ఓ పక్క



పంటచెల్లతోపాటు రహదారులపై ఆరబోసిన మొక్కజొన్న వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఆలస్యం కావడంతో ఆ పంటను కాపాడలేక రైతన్న అనేక విధులు పడుతుంటే మరోపక్క అకాల వర్షం అన్నదాతలను కన్నీటి



పర్యంతంలోకి నెట్టేసింది. వరంగల్ జిల్లా నల్లబెల్లి



మండలం లోని శనివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో పాటు గాలి దుమారంతో రైతన్నలు అతలాకుతలమయ్యారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలోని ఓ పక్క మొక్కజొన్న మరో పక్క వరి ధాన్యం ఈ అకాల భారీ వర్షానికి పంట అంతా నీట మునిగింది. మొక్కజొన్న, వరి ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకుపోయిన సంఘటన



అన్నదాతలను కంటతడి పెట్టించింది. గాలి దుమారంతో పంటపై కప్పిన తార్పోలిన్లు సైతం కొట్టుకపోయి ఆరబోసిన ధాన్యంతో పాటు బస్తాలలో నింపిన ధాన్యం సైతం పూర్తిగా తడిసిపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క కొనుగోలు ఆలస్యం

కావడంతో ధాన్యాన్ని తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోపక్క తరలించిన మొక్కజొన్న దిగుమతులు సరిగా కాక రోజుల తరబడి వాహనాల్లోనే ఉండడం పట్ల రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారు. వేల క్వింటాళ్ల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ఆలస్యం కావడంతో. రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి సకాలంలో వరి ధాన్యం తో



పాటు మొక్కజొన్నను కొనుగోలు చేసి తరలించడం తోపాటు. అకాల వర్షంతో నీట



మునిగిన పంటను ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి అన్నదాతలను అన్ని విధాల ఆదుకోవాలని రైతన్నలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## నేటి నుండి విద్యార్థులకు సమ్మర్ క్యాంపు

**దుగ్గొండి, మే 10, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన ప్రగతి నివేదికలో భాగంగా దుగ్గొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మే 11 నుంచి 25 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న 14 సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చున్నారు. మొత్తం వంద మందికి అవకాశం ఉంటుందన్నారు. ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఇస్తారన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుగ్గొండిలో పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు.

## నేటినుండి విద్యా వారోత్సవాలు...

**- మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు...**

**సత్తుపల్లి మే 10 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం నుండి విద్యా వారోత్స వాలు నిర్వహించ తలపెట్టినట్లు సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి యన్ రాజేశ్వరరావు తెలిపారు. ఈనెల 11 నుండి 17వ తేదీ వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలోవిద్యావారోత్స వాలను నిర్వహిస్తున్నట్లుఆయన వెల్లడించారు. వారోత్స వాల్లో భాగంగా సోమవారంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు సమ్మర్ క్యాంపు ప్రారంభించుటతో మొదలుకొని 17 వరకు పాఠశాలల్లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ క్లాసుల ప్రారంభించుట, బడిబాట కార్యక్రమాలు నిర్వహించుట, పుస్తక ప్రదర్శనలు చేయుట, సర్పంచ్ లకు విద్యా కార్యక్రమాలపై వర్కషాప్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎం ఇ ఓ తెలిపారు. అన్నిపాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి అందంగా తీర్చిదిద్దాలని ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా వారోత్స వాలను విజయవంతం చేయాలని ఎంఈఓ కోరారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రేపటి నుండి 25వ తేదీ వరకు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు మండలంలోని అన్ని పాఠశాలల ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులకు ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు వేసవి శిబిరం ఏర్పాటు చేయనైనదని తెలిపారు.శిబిరంలో యోగా, ధ్యానం, డ్రాయింగ్, ఇండోర్ గేమ్స్,కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్ లాంటి అంశాలను నేర్పడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు స్నాక్స్ అందించుటజరుగునని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ క్యాంపుకు పంపించి సద్వినియోగం చేసుకొని వారి మానసిక వికాసానికి దోహదపడగలరని మీ ఎంఈఓ రాజేశ్వరరావు తెలిపారు.

## సొసైటీ మాజీ చైర్మన్ చీమలపాటి భిక్షం మృతి

**- వైరా ఎమ్మెల్యే, రాజకీయ ప్రముఖులు నివాళులు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 10:** మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, జూలూరుపాడు సొసైటీ మాజీ చైర్మన్ చీమలపాటి బిక్షం ఆదివారం కన్నుమూశారు. ఈయన కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. బిక్షం మృతి పట్ల వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఒక ప్రకటనలో తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి సంతాప, సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షలు మాలోతు మంగీలాల్ నాయక్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉసికల రమేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఆర్కె నాయుడు, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ , వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్ రావు, సేవాదళ్ మండల అధ్యక్షులు కిషన్ నాయక్, గుగులోతు రాంబాబు, అంగోతు కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, తాళ్లూరి రామారావు, ఇల్లంగి తిరుపతి, బుడిపుడి ప్రభాకర్, రామకృష్ణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బానోతు ధర్మ, తోటకూరి నరేష్, కళ్యాణపు గోపయ్య, పారుపల్లి బాబురావు, సిపిఎం పార్టీ మండల నాయకులు బానోతు మధు, గార్లపాటి వెంకటి, పద్దం సుగుణ, వల్లమల చందర్ రావు, రాచబాంటి కోటేశ్వరరావు, జల్లిక రాధాకృష్ణ, గడిదేసి కనకరత్నం, సీతారాములు, మోలాలి, సత్యనారాయణ, నరసింహారావు, శేషు ఇందిర, లక్ష్మయ్య పలువురు నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.



